www.suryaa.com
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 27 జూలై 2024
పేజీలు : 12

## నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 26): కడ్తాల్ మండలకేంద్రంలో నూతనంగా చేపట్టిన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు. ఈమేరకు కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్,స్థానిక తహసీల్దార్ ముంతాజ్‌బేగంలతో కలిసి ఆయన నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ, తహసీల్దార్‌లతో పాటు రెవెన్యూశాఖ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో
# కుంటుపడుతున్న విద్యాబుద్ధులు

- బర్మాజీగూడ, నూతన్ కల్ పాఠశాలలలో ఏకోపాధ్యాయ సమస్య
- పాఠశాలకు రాని లింగాపూర్ గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు కే.వెంకటరమేష్ రెడ్డి
- చతికిలపడుతున్న విద్యాబోధన - ఇష్టారీతిన సెలవులు
- జూమ్ మీటింగ్‌లో డీఈఓ చెప్పినా తీరు మార్చుకోని ఉపాధ్యాయులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మండల విద్యాధికారి వసంత కుమారి
- పాఠశాలలపై కొరవడిన ఎంఈఓ పర్యవేక్షణ






మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 26) : పూర్తిస్థాయి ఉపాధ్యాయుల నియామకాలు లేక మేడ్చల్ మండలంలోని పలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధన చాలా వరకు కుంటుపడింది. లింగాపూర్, నూతన్ కల్, బర్మాజీగూడ గ్రామాలలోని పాఠశాలలతో పాటు మరికొన్ని పాఠశా లలలో ఏకోపాధ్యాయ పాఠశాలల నిర్వహణ జరుగుతుంది. మిగతా 3లో

## బోనమెత్తిన శివరాంనగర్ ..

- వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు..
- పిల్లలకు బోనం ఎత్తిన శ్రీ వివేకా వాణి విద్యాలయం
- ఆకర్షణీయంగా పోతురాజుల విన్యాసాలు



బోనమెత్తుకున్న వివేకావాణి విద్యార్థులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై26):వికారాబాద్ మున్సిపల్ పరిదిలోని 31వ వార్డ్ శివరాంనగర్‌లో పోచ్చమ్మ దేవాలయానికి గ్రామస్తులు, భక్తులు బుధవారం ఘనంగా బోనాలు నిర్వహించారు. అమ్మవార్ల దర్శనం కోసం గ్రామంతోపాటు చుట్టుపక్కలనుంచి భక్తులు భారీగా రావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. మిగతా 3లో

# నాలా పనులు ఎన్నేళ్లు... ఇంకెప్పుడు...?



- నాలా పనులు మొదలుపెట్టాలని వర్షంలో నిరసన భారతీయ జనతా పార్టీ నాయకులు
- కాలనీలా ముంపును అరికట్టాలి
- వర్షాకాలం వచ్చిందంటే వణికిపోతున్న కాలనీ ప్రజలు
- మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26): నిధులు ఉన్న నాలా పనులపై నిర్లక్ష్యం ఎందుకు అని బడంగ్పేట్ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డి పి ఎస్ స్కూల్ నాలా దగ్గర ఏర్పాటు చేసిన గురువారం వర్షం పడుతున్న విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ... నాదర్గుల్ ప్రాంతం నుండి అల్మాస్గూడ వరకు ఉన్న ప్రాంతమంతా ముంపుకు గురై ప్రాంతమని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నాలా శాశ్వత పరిష్కారం కోసం అప్పటి మంత్రి ఇప్పటి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి 64 కోట్ల నిధులు హెచ్ఎంటిఏ నుండి విడుదల చేశారన్నారు. అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదగా శిలాఫలుకం ప్రారంభించారు. 64 కోట్ల రూపాయలు 30 శాతం గ్రాంటు కాగా 70 శాతం తిరిగి చెల్లించాలి, శాశ్వత పరిష్కారం దిశగా అప్పుడు నాలుగైదు కాలనీల ముందు 10 ఫీట్ల లోతు నాలా తవ్వి వదిలేశారు.నెలలు గడుస్తున్న పనులు కాకపోవడంతో అప్పుడు మళ్ళీ ఉద్యమాలు చేపడితే తిరిగి పనులు ప్రారంభిస్తామని శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అప్పుడు మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు అన్నారు.బడంగ్పేట్ చెరువు నుండి మీర్పేట్ పెద్ద చెరువు ఎగువ నుండి దిగువకు వర్షపు నీరు భారీగా పారుతుందన్నారు.సర్వేనెంబర్ 59, 60లో కాలువ కు అడ్డంగా ఫంక్షన్ హాల్ లో నిర్మించారు.దీంతో వరద నీరుకు ఆటంకం పడి అక్కడున్న దేవాలయంలోకి వరద నీరు మురుగునీరు పార్తుంది. కానీ బాధ్యతగా వ్యవహరించాల్సిన మున్సిపల్ మేయర్ కమిషనర్ పట్టించుకోకుండావ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.కాల్వకు అడ్డంగా ఉన్న ఫంక్షన్ హాల్ను తొలగించి కాల్వ సక్రమంగా పారే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్ఎన్డిపి నిధుల ద్వారా శాశ్వత పరిష్కారం చేస్తామంటే స్వాగతించాం కానీ పై ప్రాంతాల కొంత పనులు చేపట్టి కింది ప్రాంతానికి కొంత పనులు చేపట్టి మధ్యలో నాలా పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. నిధులు ఉన్న నాలా పనులు ఎందుకు పూర్తి కావడం లేదు మున్సిపల్ కమిషనర్ కు మేయర్ కు బాధ్యత లేదా అని వెంకటరెడ్డి సూటిగా ప్రశ్నించారు....? ఇద్దరు మధ్య ఏర్పడ్డ వివాదం కారణంగా ఆగిపోయిందని, తిరిగి పరిష్కారం చేసి ప్రజలకు ఎంతగానో ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించి నాలా పనులు పూర్తి చేయాలని వెంకటరెడ్డి డిమాండ్తో కోరారు. బిజెపి తరఫున వారం రోజులు సమయం ఇస్తున్నామని పక్షంలో బిజెపి పార్టీ ప్రణాళిక సిద్ధం చేసి ఉద్యమానికి సిద్ధమవుతుందని ఆయన తెలిపారు. అధికారుల నిర్లక్ష్యానికి నాలా పనులు ఆగిపోవడానికి కారణమని ఆయన అన్నారు. అప్పటి మాజీ మంత్రి ఇప్పటి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మేయర్ తమ బాధ్యతగా దృష్టి పెట్టి నాలా పనులు పూర్తి చేయాలని వెంకటారెడ్డి డిమాండ్ చేశారు. వర్షాకాలంలో ప్రజలు ఎంత కష్టాలు పడ్డారో అందరం చూసాం ఈసారి మళ్లీ వర్షాలు పడుతున్నాయి ఇబ్బందుల దృష్టిలో పెట్టుకుని తక్షణమే నాలా పనులు పూర్తి చేయాలని వెంకటారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి,బిజెపి కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట – కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూలై 26): ప్రజా సంక్షేమానికి, తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి అన్నారు. అన్నివర్గాల అభ్యున్నతిని కాంక్షించి తెలంగాణ ప్రభుత్వం 2024- 25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం గత పదేండ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిన అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణలో ఆర్థికపరమైన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇందిరమ్మ ఇల్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి, విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ఇప్పటికే ఆరు గ్యారెంటీ పథకాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పది లక్షల రూపాయలతో ఆరోగ్యశ్రీ పెంపు, మహిళలకు ఆర్టీసీ ఉచితప్రయాణం తదితర సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే ఒకేసారి 2లక్షల రూపాయల రైతు పంటరుణాలమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి రవీందర్‌యాదవ్, కాంగ్రెస్ సోషల్‌మీడియా కన్వీనర్ అజీమ్, కాంగ్రెస్ నాయకులు బోలా యాదగిరి ముదిరాజ్, నూకంశేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న రూ.7వేల కోట్లు విడుదల చేయాలి : ఏబీవీపీ డిమాండ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 26) ః రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 7వేల కోట్ల ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మహార్యాలీ, నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పథకాలకు కాకుండా విద్యార్థి పక్షాన ఉండాలని, పెండింగ్‌లో ఉన్న రూ. 7వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు.విద్యార్థులను పట్టించుకోకుండా రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాజకీయ నాయకులు స్వార్థాల కోసం విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న విద్యార్థుల సమస్యలు తీరడం లేదని తెలిపారు. ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విద్యార్థులకు ఇచ్చే బిక్షా కాదని వారి హక్కు అని తెలిపారు. ఎంఈవో, డీఈవోలతో పాటు మెగా డీఎస్సీ రిక్రూట్‌మెంట్ నిర్వహించి ఉపాధ్యాయుల కొరత తీర్చాలని తెలిపారు.



అటెండర్ స్కావెంజర్లను నియమించాలని ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రైవేట్ పాఠశాలలో 25శాతం సీట్లు విద్యార్థులకు కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, నగర కార్యదర్శి మహిపాల్, నాయకులు ప్రదీప్, శివ, హరికృష్ణ, నితీష్, ప్రేమ్, రాఘవేందర్, అశ్విని, పూజిత విద్యార్థి సంఘాలు తదితరులు ఉన్నారు.

## చెలక మైసమ్మ తల్లి బోనాల ఉత్సాహాలలో పాల్గొన్న కేఎల్ఆర్

★దావూద్ ఖాన్ గూడ సర్వేనెంబర్ 2 మైసమ్మ తల్లి బోనాలు ★అమ్మవారు మీ కోరికలు త్వరలో తీరుస్తుంది.. కేఎల్ఆర్ హామీ



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26):గురువారం నాడు దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 02 లో ఉన్న చెలక మైసమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే ఎల్ ఆర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారినీ దర్శించుకున్నారు. భూ బాధితులు వచ్చిన అతిథులను శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిత్రం కుటుంబ సభ్యుల మొక్కు నెరవేరుతుంది అతి త్వరలో మీ భూములు మీకే చెందుతాయి, సంతోషంగా ఉండండి అమ్మవారి కృప ఎల్లవేళలా మన అందరి పైన ఉండాలినీ కోరారు. అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆమె ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి , మాజీ జడ్పిటిసి జంగారెడ్డి , బోయపల్ల పుట్టగాళ్ల జగన్ , బోయపల్లి గోవర్ధన్ రెడ్డి , బోయపల్లి రాఘవేంద్రరెడ్డి, గట్టు బాలక్రిష్ణ, సామ వరుణ్ రెడ్డి, క్రిష్ణ నాయక్, అందుగుల సత్యనారాయణ, కప్పటి పాండురంగారెడ్డి, కందుకూరు, పుట్టగాళ్ల భాస్కర్, అమృత నాయుడు, జంబుల అరుణ, జంగలి ఇందిరా, ఓల్వోజు పద్మా, గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, కర్రె సురేష్, గుడ్ల రాములు, చిత్రం శ్రీను, పుట్టగాళ్ల మధుసూదన్, రొడ్డ యాదయ్య ,కర్రె శంకర్, కర్రె యాదయ్య, కర్రె, ముత్యాలు, గుడ్ల మహేందర్, పుట్టగాళ్ల లక్ష్మయ్య, రొడ్డ సుధాకర్, శేఖర్, రొడ్డ రాజు, రొడ్డ రొడ్డ విజయ లక్ష్మి, బిక్షపమ్మ, పుట్టగాళ్ల అండలు, రొడ్డ అంజమ్మ, రొడ్డ అనిత, రొడ్డ విజయ, కర్రె లక్ష్మీ శ్రీను, కర్రె పోచమ్మ, కర్రె, లక్ష్మమ్మ, గుడ్ల రాధ, కర్రె పూజా, కర్రె విజయ, పుట్టగాళ్ల, ఎల్లమ్మ, రొడ్డ పద్మా రేఖా, రొడ్డ కుమార్, రొడ్డ శ్రీశైలం ,రొడ్డ మురళి, కర్రె రాములు, కర్రె యాదగిరి, కర్రె నర్సింగ్, తదితరులు చిత్రం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్య బ్యూరో గణేష్‌పై దాడిని ఖండిస్తున్నాం

### – అంబేద్కర్ యువజన సంఘం ఆల్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రమణ్యాం

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 26) : ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న పత్రికరంగంలో రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక బ్యూరో, సీనియర్ జర్నలిస్టు గణేష్‌పై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉధ్యక్షులు మైలారం సుబ్రమణ్యాం అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని మూర్తుజాగూడలోని గణేష్ స్వగృహంపై తెల్లవాజామున 4గంటల ప్రాంతంలో దాడి జరగడం తీవ్ర భయాందోళనలు కలిగిస్తుందన్నారు. అదేకాలనీకి చెందిన ఓ వ్యక్తి ఉదయం ఇంటి గేటువద్దకు వచ్చి పెద్ద ఎత్తున బూతులు తిడుతూ గేటును తన్నడంతో ఏదో శబ్దం వస్తుందని తలుపులు తీయడంతో అతనిపై ఒక్కసారిగా దాడి జరగడం విచారకరమన్నారు. దాడిలో సమయంలో పక్కనే ఇన్నోవా క్రిస్ట, కియా కార్లల్లో కొందరు వ్యక్తులు ఉన్నట్లు, కారు వద్దకు ఆ వ్యక్తి వెళ్లి మారణాయుధం తీసుకుని గణేష్‌పై దాడి పాల్పడడం భాదాకరమని అన్నారు. తనపై హత్యాయత్నం జరుగుతుందని ముందే పసిగట్టి డయల్ 100 ద్వారా పోలీసులకు ఫోన్ చేశారని, అదేసమయానికి చుట్టుప్రక్కలవారు నిద్రలేచి బయటి రావడంతో దుండగులు పరారయ్యారని అన్నారు. గణేష్‌పై జరిగిన దాడి వెనక ఎవరి హస్తం ఉందనే విషయమై పోలీసులు తగిన విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పటిష్టమైన పోలీసు వ్యవస్థ ఉన్నప్పట్టికీ దుండగులు పెట్రేగిపోతుండడం సమాజంలో ఆందోళనలకు కారణమవుతుందన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు నింధితులను కఠినంగా శిక్షించాలని కోరారు.



## స్యూర దినపత్రిక జిల్లా బ్యూరో గణేష్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 26) : రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక బ్యూరో, సీనియర్ జర్నలిస్టు గణేష్‌పై దాడి, హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టీయూడబ్ల్యుజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యుజే నాయకులు కె.శ్రీకాంత్‌రెడ్డి, గుడిపల్లి శ్రీనివాస్, చెక్కల శ్రీశైలం, కొనియాల భాస్కర్‌లు మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని మూర్తుజాగూడలోని గణేష్ ఇంటి వద్దకు ప్రక్కనే నివాసం ఉంటున్న ఓ వ్యక్తి వచ్చి గణేష్‌తో పాటు ఆయన సతీమణిపై దాడిచేయడం బాధాకరమని వారు అన్నారు. తెల్లవాజామున 4గంటల ప్రాంతంలో దాడి జరగడం, హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర భయాందోళనలు కలిగిస్తుందన్నారు. భాదితుడు గణేష్‌పై జరిగిన హత్యాయత్నంపై పోలీసులు విచారణ జరిపి, నింధితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

### ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదలకై ఏబివిపి ఆధ్వర్యంలో ఆందోళన



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 26): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆమనగల్లు మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక రాజీవ్‌చౌక్‌లో శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపై ఏబివిపి నాయకులు ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న 7వేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.అదే విధంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, , స్థానిక నాయకులు ఏడవల్లి అంజి, చిన్నంచెట్టి మల్లేష్, గండికోట విజయ్, సిద్ధు, ప్రసాద్, ఠాగూర్, చరణ్, రాకేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం మైనారిటీ ప్రార్ధనల కోసం స్థలాన్ని కేటాయించాలి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జులై 26) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామలోని సర్వే నెంబర్ 247 లో గల 1.27 ఎకరాల వక్ఫ్ బోర్డు భూమిని ముస్లిం మైనారిటీ ప్రార్థనలకు కేటాయించాలని తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం వైస్ ఛైర్ పర్సన్ మైనారిటీ సంఘ సభ్యులతో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ గ్రామ మైనారిటీ సంఘ సభ్యులు మహమ్మద్ రహీం, మహమ్మద్ బురాన్, మహమ్మద్ మజర్, మహమ్మద్ శరీఫ్, మహమ్మద్ రఫీక్, మహమ్మద్ ఇల్యాస్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ ముజీబ్ ఖాన్, మహమ్మద్ మజీద్, మహమ్మద్ అఫ్రోజ్, తుర్కయంజాల్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, మహమ్మద్ షారుక్ తదితరులు పాల్గొన్నారు.

### నాంపల్లి ఏడుగుళ్ళ పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ఘనంగా నీల బోనం పూజ కార్యక్రమం

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః ఆషాఢ మాసంను పుర స్కరిం చుకుని బుధవారం నాంపల్లి కోర్టు చౌరస్తా సమీపంలోని శ్రీ ఏడుగుళ్ళ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మ వారికి మొదటి రోజు నీల బోనం,పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా బి.ఆర్.ఎస్. నాంపల్లి ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్,నాయకులు ప్రదీప్ అగర్వాల్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్‌గౌడ్ ప్రత్యేకంగా పలువురిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వ పాఠశాలలలో కుంటుపడుతున్న విద్యాబుద్ధులు

**మొదటిపేజీ తరువాయి...**
విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న నూతన్ కల్ గ్రామంలోని పాఠశాలలో ఏకోపాధ్యాయుణి మాత్రమే ఉండడంతో విద్యార్థుల చదువు, సంధ్యలు పూర్తిస్థాయిలో ముందుకు సాగడం లేదు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న చోట ఉపాధ్యాయుల సంఖ్య అధికంగా ఉంటుండగా ఆ పాఠశాలల నిర్వహణపై పర్యవేక్షణ సైతం అంతంత మాత్రంగా ఉంటుండడంతో ఆ ఉపాధ్యాయులు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. దీంతో ప్రధానంగా విద్యార్థిని, విద్యార్థులు విద్యాబుద్ధులకు దూరం కావాల్సివస్తోంది. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో సబ్జెక్టులు సైతం సకాలంలో పూర్తికాక విద్యార్థులు ప్రతిభ కనబర్చలేని పరిస్థితి నెలకొంటోంది. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే ఈ విద్యాబోధనలో మూడవ తరగతి నుంచి ఒక్కో క్లాసుకు నాలుగు సబ్జెక్టులు ఉంటుండగా సుమారు 15 సబ్జెక్టులను ఒకే ఒక్క ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు బోధించాల్సివస్తోంది. ఏదైనా కారణంతో ఆ ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు సెలవుపై వెళ్ళాల్సి వస్తే ప్రత్యామ్నయంగా మరో ఉపాధ్యాయుడిని సమకూర్చడం విద్యాశాఖ అధికారులకు తలనొప్పిగా మారింది. ఇతర పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నప్పటికీ ఏకోపాధ్యాయ పాఠశాలలకు ప్రత్యామ్నయంగా విద్యాబోధన కోసం వెళ్ళేందుకు కొందరు ఉపాధ్యాయులు నిరాసక్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిన విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులను సక్రమ పద్ధతిలో పెట్టాల్సిన మండల విద్యాశాఖ అధికారిణి వసంత కుమారిపై సైతం చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**రెండు పాఠశాలల్లో అదే పరిస్థితి :**
మేడ్చల్ మండలంలోని రెండు పాఠశాలల్లో ఏకోపాధ్యాయులతో బోధన సాగిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని నూతన్ కల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 120 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుంటే కేవలం ఒకే ఒక్క ఉపాధ్యాయురాలు విద్యార్థులకు విద్యను బోధించాల్సి వస్తోంది. ఇదిలా ఉంటే బర్మాజీగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒక విద్యార్థిని మాత్రమే ఉండగా ఆ ఒక్క విద్యార్థిని కోసం ఒక ఉపాధ్యాయురాలు విద్యను బోదిస్తోంది.

**పాఠశాలకు రాని లింగాపూర్ గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు కే.వెంకటరమేష్ రెడ్డి :**
మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కే.వెంకటరమేష్ రెడ్డి పూర్తి స్థాయి ఉపాధ్యాయునిగా లింగాపూర్ గ్రామంలో ఉన్న పాఠశాలకు గతంలో బదిలీపై రాగ గతంలో పాఠశాలలోని విద్యార్థులను ఇనుప వస్తువులతో కొట్టడంతో భారీ ఎత్తున గొడవ జరిగింది. దీంతో అప్పటి ఎంపీపీ అప్పమ్మగారి పద్మజగన్ రెడ్డి కల్పించుకుని మరో పాఠశాలకు డిప్యూటేషన్ పై కే. వెంకటరమేష్ రెడ్డిని పంపగా ఈ మధ్య కాలంలో తన పూర్తిస్థాయి పోస్టు ఉన్న లింగాపూర్ గ్రామంలో గల పాఠశాలకు ఉపాధ్యాయునిగా వచ్చినప్పటి నుంచి పాఠశాలను పట్టించుకోకపోవడం, తన ఇష్టా రాజ్యాంగ వ్యవహరించడంతో పాటు శుక్రవారం పాఠశాలకు రాలేదు. ఇదే విషయమై మండల విద్యాశాఖ అధికారిణి వివరణ కొరడానికి ఫోన్ లో సంప్రదించగా కనీసం ఫోన్ కు స్పందించలేదు.

## విద్యార్థి చేతికి కట్టిన దారాన్ని విడిపించిన టీచర్‌కు రూ.10 వేల జరిమానా

బషీరాబాద్ ,మేజర్ న్యూస్(జూలై 26):
బషీరాబాద్ మండలం పరిధిలోని మైలవరం స్కూల్లో 2022 సంవత్సరంలో ఒక టీచర్ స్కూల్ విద్యార్థుల ఇక చేతికి కట్టుకున్న దారాన్ని విడిపించమని ఆదేశాలు ఇచ్చిన స్కూల్ టీచర్ కురుకు రత్నంపై ఫిర్యాదు ఇవ్వగా అప్పటి బషీరాబాద్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విద్యాచరన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు రిపోర్ట్ కే .శ్రీకాంత్ తాండూర్ జడ్జి విచారణ జరిపి కొరుకు రత్నమని వ్యక్తికి 10,000 జరిమానా విధించారు.

# గ్రామ కంఠ భూమి అని రైతు పశువుల షెడ్డును తొలగించిన అధికారులు



షెడ్డును తొలగిస్తున్న దృశ్యం.

ధారూర్, మేజర్ న్యూస్ (జూలై 26)ః మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో భూ వివాదం కొనసాగ తుంది.అయితే శుక్రవారం కేరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల 139 గల పట్టా సర్వే నంబర్‌లో పిట్టెల శ్రీనివాస్,పిట్టెల గోపాల్,పిట్టెల రాజు, పట్టా పొలం ఉంది.వీరి పొలంలో గ్రామకంఠం భూమి ఉందని రెవెన్యూ అధికారులు సర్వే చేసి రిపోర్ట్ అందజేశారు. దీంతో ఈనెల 9 న ఎంపీవో షఫీ ఉల్లా ఖాన్,పంచా యతీ కార్యదర్శి పోలీసు బలగంతో గ్రామ కంఠం భూమి రెవెన్యూ వారు తేల్చడంతో పై అధికారుల ఆదేశాలతో ఆ రైతు పశువులను కట్టేయడం కోసం నిర్మించుకున్న షెడ్డ కొంత భాగాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించా రు. అనంతరం ఆ రైతు నిర్మించుకున్న షెడ్డు కొంత భాగాన్ని తొలగించి తొవ్వభౌండరీస్ ను వేశారు. దీంతో రైతు గత కొన్ని సంవత్సరాల నుండి పట్టా భూమిని సాగు చేస్తూ కబ్జాలో మేమే ఉన్నామని అయితే ఇది అధికార పార్టీ నాయకుల అండదండల తో తొలగించారని రైతులు ఆరోపించారు. మేము మా భూమి లోకి పక్క వారు చొరబడుతున్నారని కోర్టును ఆశ్రయించామన్నారు. ఆ భూమి వ్యవహారం కోర్టులో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం మా కుటుంబం పై కేసులు నమోదు చేసి, పశువుల షెడ్డును తొలగించి గ్రామ కంఠం భూమి ఉందంటూ బాట వేశారని ఆ రైతు లు ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ముమ్మాటికి అధికార పార్టీ నాయకుల కక్ష సాధింపు అని రైతులు ఆరోపించారు. అధికారులు చుట్టూ సరిహద్దులు ఏర్పాటు చేయకుం డా ఇలా చేయడం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఎప్పటికైనా న్యాయం మా వైపు ఉంటుందని న్యాయ, అన్యాయాలు కోర్టు తేలుస్తుందని రైతులు మీడియా తో ఆవేదన వ్యక్తం చేశారు.

# బోనమెత్తిన శివరాంనగర్...



**మొదటిపేజీ తరువాయి...** పోచమ్మ దేవాలయంలో పూజలు చేశారు. ఆలయ గర్భగుడిలో వెలిసిన అమ్మవార్లకు కుంకుమార్చన, ఆకు పూజలతో ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పురవీధుల గుండా బాజాభజంత్రీలతో పటాకులు కాలుస్తూ మహిళలు బోనాలు తలపై పెట్టుకుని ఆడుతూ ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జోగిని,శివసత్తుల పునకాలు,పోతరాజుల విన్యాసాలు అకర్శనీయంగా కనిపించాయి.దీంతో పాటు కాలనిలో ఉన్న వివేకవాని విద్యాలయం ప్రధానోపాధ్యాయులు మంగ నాగయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో చదివే చిన్న పిల్లలు బోనాలు ఎత్తడం జరిగింది. సర్వ రోగాలు ఏడ బాబి మా పిల్లలను చల్లగా చూడాలని అమ్మవారిని గ్రామస్తులు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో శివరాంనగర్ పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యులు మరియు కాలనీ కౌన్సిలర్ మాలే గాయత్రి లక్ష్మణ్ ,నాయకులు బుస శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# డివైడర్ దాటి బస్సును ఢీకొన్న కారు

● ఇద్దరు అక్కడికక్కడే మృతి ● మరి కొందరికి గాయాలు







శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 26):రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పిన ఓ కారు డివైడర్ దాటి అవతలివైపు మార్గంలో వెళ్తున్న బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. బస్సులో ఉన్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. జనోంవ్యాలీ ఇన్ స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం ఓ ఇన్నోవా కారు నెంబర్ ఏపి 02 క్యు 2268 సిద్దిపేట వైపు నుంచి హైద్రాబాద్ వైపు వస్తు లాల్ గడి మలక్ పేట పరిధిలోని రాజీవ్ రహదారిపై కారు అతి వేగంగా వెళ్తు అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈ క్రమంలో రోడ్డుకు అవతలవైపు మజీద్ పూర్ వైపు నుంచి తుర్కపల్లి వైపు వెళ్ళుచున్న అక్టీవ వాహనం, బయాలజికల్ ఈ - లిమిటెడ్ కంపెనీకి చెందిన బస్సును, ఇన్నోవా కారు ఢీకొట్టి నుజ్జు నుజ్జు అయింది. కారు నడుపుతున్న హకీం పేటకు చెందిన మోహన్(25) కారులో ఉన్న మౌలాలికి చెందిన దీపిక (23)లు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలిసులు తెలిపారు. బైక్ పై వెళ్తున్న కంపెనీ ఉద్యోగి సుబిదాస్ (26) కు తీవ్రగాయాలైనట్లు, బస్సులో ఉన్న(కంపెనీ ఎంప్లాయిస్) 10 మందికి, డ్రైవర్ కు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. కారు అతివేగమే రోడ్డు ప్రమాదానికి కారణమని తెలిపారు. ఈ మేరకు జీనోమ్ వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు.



చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ ప్రకటించిన ఎస్సి, ఎస్టీ,డిక్లరేషన్ లోని ట్రైబల్ డిక్లరేషన్ హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ఎస్టీ మోర్చా రూరల్ జిల్లా అధ్యక్షులు కట్ట కుమార్ కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్(జులై,26)

# సూర్య జిల్లా బ్యూరో ఇంచార్జ్‌పై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

## – టియుడబ్లుజె (ఐజెయు) మాడ్గుల మండల కమిటి డిమాండ్



సూర్య జిల్లా ప్రతినిధిపై దాడిని ఖండిస్తున్న టియుడబ్లుజె మండల అధ్యక్షులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 26): సూర్య దినపత్రిక రంగారెడ్డి జిల్లా బ్యూరో ఇంచార్జ్ శేరిబాయి గణేష్ పై శుక్రవారం తెల్లవారు జామున దాడికి పాల్పడ్డ దుండగులను పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని టియు డబ్లుజె (ఐజెయు) మాడ్గుల మండల కమిటి డిమాండ్ చేసింది. బడుగుబలహీన వర్గాలకు చెందిన గణేష్ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో ఆయనతో పాటు కుటుంబసభ్యులపై జరిగిన దాడి వెనుక స్థానికంగా కొందరి కుట్ర దాగిఉన్నట్లు మండల కమిటి అనుమానం వ్యక్తం చేసింది. ఈ మేరకు మాడ్గులలో శుక్రవారం టియుడబ్లుజె (ఐజెయు ) మాడ్గుల మండల కమిటి అధ్యక్షులు రాచాలపల్లి నర్సింహ్మా, జిల్లా కమిటి సభ్యులు గౌని నర్సింహ్మాగౌడ్, మండల గౌరవాధ్యక్షులు చంద జంగయ్య గుప్త, కోశాధికారి చాట్ల యాదగిరిలతో కలిసి మాట్లాడుతూ పాలక ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలుగెత్తె జర్నలిస్టులపై అసాంఘికశక్తుల దాడులను అరికట్టాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని వారు పేర్కొన్నారు. మొయినాబాద్ మండలం ముర్తూజాగూడ గ్రామంలో సూర్య రంగారెడ్డి జిల్లా బ్యూరో ఇంచార్జ్‌పై జరిగిన దాడి వెనుక అసలు సూత్రధారులను పోలీసుశాఖ సమగ్ర విచారణ చేపట్టి, దాడికి పాల్పడ్డ, ప్రేరేపించిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని నర్సింహ్మ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండ పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు సూర్య జిల్లా బ్యూరో ఇంచార్జ్ గణేష్‌కు, ఆయన కుటుంబానికి దుండగుల చేతిలో ప్రాణహాని వున్నందున ప్రభుత్వం తక్షణమే ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలని మండల కమిటి విజ్ఞప్తి చేసింది.

# బిటి రోడ్డు పనులను పరిశీలించిన కౌన్సిలర్



మణికొండ, మేజర్ న్యూస్(జులై 26)ః మణికొండ మున్సిపల్‌లోని జయకృష్ణ ఇంపిరీయర్ అపార్ట్‌మెంట్ నుండి రోడ్ నెంబర్ 25వరకు బిటి రోడ్ వేయుటకు శుక్రవారం కాంట్రక్టర్లు కోలతలు పనులను ప్రారంభించగా స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ నవీన్‌కుమార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోపి, గడ్డం నవీన్‌రెడ్డి, వెంకట్ , హితేష్, శ్రీనివాస్, మణి, మున్సిపల్ ఇంజనీర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రైతు ద్రోహి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



మహేశ్వరం, మేజర్ న్యూస్ ( జూలై 26) : శాసనసభ ఎన్నికల సమయంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు నెలల పాటు కాలయాపన చేసి జీవో నెంబర్ 567 పేరుతో ఆంక్షలు ఉరితాడును రైతులకు బిగించిన కాంగ్రెస్ పార్టీని రైతులు క్షమించరని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు . రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం తుక్కుగూడలో శ్రీ కళా ఫంక్షన్ హాల్ లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని రైతు హామీల నుండి ఈ ప్రభుత్వం పారిపోతున్నదని బిజెపి కిసాన్ మోర్చా రైతులకు అండగా నిలబడి ఈ ప్రభుత్వం మెడలు వంచి రైతులకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేదాకా పోరాడటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలో మోసపోయిన రైతులకు అండగా నిలబడేందుకు బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా 27 వ తేదీన హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రారంభించనున్నట్లు అదేరోజు రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్ల గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతులతో సమావేశమై సంతకా ల ఉద్యమాన్ని ప్రారంభిస్తారని బిజెపి కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతుకుబిజెపి కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతుల సంతక సేకరణ ఉద్యమాన్ని చేపట్టి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్న రైతు భరోసా నిధులను నేటి వరకు రైతుల ఖాతాలలో జమ చేయని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దే నన్నారు . బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపన్న గౌడ్ కిసాన్ మోర్చా క్షేత్రస్థాయిలో మండల కమిటీలను గ్రామ కమిటీలను బలోపేతం చేసి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడటానికి సిద్ధం చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పడమటి జగన్మోహన్ రెడ్డి మరిపల్లి అంజయ్య యాదవ్ మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజన్న గౌడ్ నరసింహారెడ్డి గుర్రం మల్లారెడ్డి మిద్దె సుదర్శన్ రెడ్డి కొత్త రామ్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు మోరా నరసింహారెడ్డి సుదర్శన్ యాదవ్ , రంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు టి యదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్క నైన నాటాలి

### 45వ డివిజన్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26):తెలంగాణ వానమహోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని వివిధ కాలనీ లలో సుమారు 200 చెట్లను స్థానిక కార్పొరేటర్ అక్కి మాధవి దెగ్గరుండి కాలనీలలో నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో తను నాటించిన చెట్లు చగ్గగా పెరిగాయని, ప్రతి ఒక్కరు కనీసం ఒక్క చెట్టు నైనా నాటలనీ,మనం ముందు తరాలకు కాలుష్యం లేకుండా ఈ చెట్లు మనని కాపాడతాయని. సకాలంలో వర్షాలు పడాలంటే అధిక సంఖ్యలో చెట్లను నాటలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్వారాన్మెంట్ ఇంజినిర్ రాము, మున్సిపల్ సిబ్బంది స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 26) : మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల భారీన పడకుండా జాగ్రత్త వహించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని ఐదవ వార్డులోని హీనానగర్‌లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానికంగా ప్రజలు దోమల భారీన పడకుండా చూసుకోవాలన్నారు. అందుకోసం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మన పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ప్రజలు అందరూ స్వచ్ఛందంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలోపాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్బుల్, రవీందర్, అస్లాం, రమేష్, మోహిని, దయ, రాణి, అక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- శ్రీరామ కాలనీలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన





జల్ పల్లి, మేజర్ న్యూస్ జూలై (26):వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో 18వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణతో కలిసి పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులతోపాటు విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉంటుందన్నారు.కాలనీలోని ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తమ ఆరోగ్యం కాపాడుకోవడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు.నీటిని నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని, దోమలు కుట్టకుండా,దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్త పడాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేయాలన్నారు. ప్రజలు ఖాళీ ప్రదేశంలో చెత్తాచెదారాన్ని వేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. కాలనీలో ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు.మున్సిపల్ సిబ్బంది కాలనీలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్,ఫాగింగ్ చేపట్టే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి,శానిటేషన్ అధికారులు శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిని చల్లగా చూడవమ్మ పోచమ్మతల్లి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 26 ) : ఆషాడమాసంలో మహిళలు ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో పవిత్రంగా భక్తిశ్రద్దలతో అమ్మవారికి నైవేద్యంగా బోనాలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కొందుర్గు మండల పరిధిలోని తంగెళ్ళపల్లి గ్రామంలో బోనాల పండుగ ఘనంగా జరుపున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చక్కటి రంగురంగుల వస్త్రాదారణతో బోనాన్ని నెత్తిన ఎత్తుకుని స్థానిక గ్రామ దేవత అమ్మవారికి బోనాలను సమర్పించారు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారికి మొక్కుకున్నారు. పోతురాజు వేషాలతో గ్రామంలో ఎంతగానో సందడిగా ఆకట్టుకున్నారు.

# భవిష్యత్ తరాలకు ఇవాల్విల్సింది ఆస్తులు కాదు..మంచి వాతావరణం

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 26) : భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు..మంచి వాతావరణం అని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి పండ్లు పూల మొక్కలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇండ్లలో నాటుకోవడానికి పండ్ల మొక్కలు, పూల మొక్కలు అనువుగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్ బద్దం మమత రాణి, ఏఈ మహిపాల్, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటీ బాల్‌రెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, స్థానిక నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

- ఎంపీడీవో రామకృష్ణ నాయక్



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 26)ః పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి త్రాగునీరు, అమ్మ ఆదర్శ పాఠశాల తదితర వాటిని పరిశీలించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామంలో ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మురికి కాలువలను పరిశీలిస్తున్న ఎంపీడీవో.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు 36 వేల కోట్లు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం

- బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మహిపాల్ ముదిరాజ్



కుల్కచర్ల, మేజర్‌న్యూస్(జులై26):నవయువ మహిళ రైతు అభ్యున్నతే లక్ష్యం వికాసిత భారత్ ధ్యేయంగా రూ.48.20 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ రూపొందించారని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మహిపాల్ ముదిరాజ్ అన్నారు.మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించేందుకు అభివృద్ధి దిశగా భారతావనికి పునాది వేసేందుకు బడ్జెట్ ఉప యోగపడుతుందన్నారు. యువత,వెనబడిన వర్గాలు,మహిళలు,మధ్య తరగతితో పాటు ఉత్పాదక,మౌలిక సదుపాయాల రంగాలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో రూ.36వేల కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు ఏమి ఇవ్వలేదని ఆరోపించడం ఎంతవరకు సమంజసం ఆయన అన్నారు.జీఎస్టీ పరిహారం2,379 కోట్లు కేంద్రం పన్నుల వాటా రూ.17,165 కోట్లు- ట్రైబల్ యూనివర్సిటీలకు రూ.40 కోట్లు. విపత్తుల నిర్వహణ సాయానికి రూ.629 కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్లకురూ.11,800 కోట్లు స్టేట్ స్పెసిఫిక్, హెల్త్ గ్రాంట్ కింద రూ.891 కోట్లు-అగ్రికల్చర్ పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ రూ 1,6 65కోట్లుమెట్రో సిటీ హైదరాబాదుకు ప్రత్యేకంగా రూ.245 కోట్లు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు,కార్పొరేషన్లకు రూ.2.112కోట్లను ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు అసత్య అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన తెలిపారు.

# అంగన్‌వాడీని ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్



అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 26)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, తహసిల్దార్ మురళీధర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు అందజేయాలన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి టీచర్ లత తదితరులు ఉన్నారు.

# క్షయ వ్యాధి అవగాహనతోనే నివారణకు సాధ్యం

- వ్యాధి నివారణకు ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలి
- జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారిణి డాక్టర్: శ్రీదేవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 26)ః క్షయవ్యాధి నిర్మూలనలో కమ్యూనిటీ భాగస్వామ్యం ఎంతో అవసరమని అందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారిణి డాక్టర్: శ్రీదేవి అన్నారు. జిల్లాలోని చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ కార్యాలయం లో శుక్రవారం రోజున చర్లపల్లిలోనీ వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు కాప్ర సర్కిల్ ఉన్న వివిధ మహిళా సంఘాల నాయకులతో క్షయవ్యాధి గుర్తించే తీరుపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం... జాతీయ క్షయ వ్యాది నిర్మూలన కార్యక్రమం మరియు టీబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణా పొందిన వారంత



తాము పనిచేస్తున్న ప్రదేశాల్లో మరియు నివాసం ఉంటున్న ఏరియాలో అలాగే బందువులలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు మరియు ట్రీట్మెంట్ తీసుకోనేల ప్రొచ్చహించాలి అని తెలియచేయం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం టీబి అలెర్ట్ ఇండియా పతినిధులు పురుషోత్తం, రాజు పటేల్, కిషోర్, జ్యోతి, క్రిస్టోఫర్ పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేస్తే చర్యలు తీసుకుంటాం

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- ప్రత్యేక అధికారి ,ఎంఈఓ అభిబ్ అహ్మద్



గ్రామంలోని పరిసరాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి ఎంఈఓ అబీబ్ అహ్మద్.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (జులై26):సీజనల్ వ్యాధులు ప్రజలకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రత్యేక అధికారి, ఎంఈఓ అభిబ్ హమ్మద్ తెలిపారు.మండల పరిధిలోని చాపలగూడెం గ్రామంలోని పరిసరాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో బహిరంగ చెత్తను వేస్తే చర్యలు తీసుకుంటామని,గ్రామంలో ఎవరు కూడా బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని ఆయన సూచించారు. గ్రామంలోని అంగన్వాడి భవనాన్ని, పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో చిన్న పిల్లలకు వ్యాధుల బారినపడతారని జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శికి సన్మానం



పంచాయతీ కార్యదర్శులు సన్మానిస్తున్న తండావాసులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 26)ః కుల్కచర్ల మండల పరిధిలోని బండమిద్ది తండాలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన వెంకటయ్య బదిలీపై వెళ్ళగా నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన దేవ్ సింగ్ కి తండావాసులు పూలదండ, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ...

విధి నిర్వహణలో అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు వినోద్ కుమార్, విష్ణు, రవి, చందు, నాని, చందర్, చందర్, నర్సయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మెదడువాపు నివారణకు టీకా తప్పనిసరి

- మండల వైద్యాధికారి మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్



విద్యార్థులకు జేఈ టీకా వేస్తున్న వైద్యులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 26)ఃమెదడువాపు నివారణకు 9నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు జేఈ వ్యాక్సినేషన్ టీకా తప్పనిసరి అని మండల వైద్యాధికారి మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ టీకా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెదడువాపు నివారణకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్, ఉపాధ్యాయ బృందం, వైద్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిల్వర్ డేల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

–విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న సిల్వర్ డేల్ స్కూల్ –ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో మోసం – విద్యార్థుల నుంచి వేల రూపాయాలు దండుకుంటున్న స్కూల్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 26) ః ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న సిల్వర్ డేల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్లలోని సిల్వర్ డేల్ స్కూల్ ఆవరణలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్‌లో పుస్తకాల దందా కొనసాగుతుందనే విషయాన్ని ఇటీవల పత్రికాల్లో రావడంతో పాఠశాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు తదితర విషయాలపై స్కూల్ యాజమాన్యాన్ని విచారిస్తే అసలు విషయం బయటపడిందన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్‌పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్లు తీసుకుని వేల రూపాయాలు వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు, మూత్రశాలలు, క్రీడా ప్రాంగణం లేదని, అర్హత పొందిన ఉపాధ్యాయులు లేరని మండిపడ్డారు. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో మోసం చేస్తున్న యాజమాన్యంపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే విషయంపై మండల విద్యాధికారిణి వివరణ కోరగా స్టేట్ సిలబస్ సంబంధించి ఈటీఆర్ సడ్మిట్ చేశారని ఎంఈవో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల, తల్లిదండ్రుల జీవితాలతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు. పాఠశాల యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చరణ్, తేజ, మణి, గురుచరణ్ తదితరులు ఉన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్



మంచాల, మేజర్ న్యూస్ (జులై 26) : ఆగపల్లి క్రషన్ మిషన్ వద్ద విలువైన సామాగ్రి చోరి కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని ఆగపల్లి సమీపంలో గల క్రషన్ మిషన్ వద్ద ఈ నెల 24న గుర్తుతెలియని వ్యక్తులు రూ. 50వేలు విలువ గల వస్తువులను దొంగిలించారని, క్రషర్ మిషన్ సూపర్వైజర్ మంచాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా ఆలకుంట్ల గోపి, పీట్ల రాజు, దండుగుల శ్రీను, ఇరగడిండ్ల వీరబాబు అనే నలుగురు వ్యక్తులు చోరికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. వీరిలో ఇద్దరు నిందితులను హయత్‌నగర్‌లోని బంజార కాలనీలో ఆలకుంట్ల గోపి, పీట్ల రాజును అరెస్ట్ చేసి, వారి నుండి దొంగిలించబడిన విలువైన సామాగ్రిని రికవరి చేసామని, అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# సమయపాలనతో మాకెంపట్టింపు

## ఎంపిడిఓ కార్యలయానికి 10.40 గంటలు అయిన తెరుచుకోలేదు



కొందుర్గు, మేజర్ న్యూస్ (జూలై 26 ) : అధికారులు సమయపాలన పాటించడం మరిచిపోయినట్టున్నారు. ఉదయం10. 40గంటలు దాటిన కార్యలయం తాళం తీయలేదు. ప్రతి రోజు ఇదే పరిస్థితి కొనసాగుతున్నాట్టు కార్యాలయానికి వచ్చిన వారు ఆరోపనలు గుప్పిస్తున్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించగా అధికారులు ఎవ్వరు కనిపించలేరు, తీరా తాళం సైతం వేసి ఉన్నట్టు కనిపించింది. నిత్యం వందలాధిమంది కార్యాయానికి వచ్చిపోయే వారికి ఇలా దర్శనమిస్తే అధికారులు పనీతీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితి కొందుర్గు మండల పరిషత్ కార్యాలయంలో నెలకొంది.

# బోనాల ఉత్సవాలలో అమ్మవార్లను దర్శించుకున్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 26):ఆషాడ మాస బోనాల సందర్భంగా బాలాపూర్ లో జరిగిన బోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమ రేందర్ రెడ్డి. బాలాపూర్ లోని మంకాలమ్మ, పోచమ్మ,కట్ట మైసమ్మ, రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అమరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్, సత్యనారాయణ, బాబు, గడ్డం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26): 30వ డివిజన్లో మెట్రో సిటీ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ తో కలిసి మేయర్ పారిజాత రెడ్డి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30వ డివిజన్ మెట్రో సిటీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్రై డే డ్రై డే లో భాగంగా ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. తడి చెత్త పొడి చెత్త గురించి వాటిని వేరు చేయడం పట్ల అవగాహన కల్పించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి, ,భీమిడి జంగారెడ్డి, కార్పొరేషన్ అదికారులు బిక్కు నాయక్, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

## జల్ పల్లి బిఆర్ఎస్ షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 26):కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు పూర్తిగా అన్యాయం జరిగిందని జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సర్ఫుద్దీన్ హమేద్ అన్నారు.తెలంగాణ నుండి గెలుపొందిన 8మంది బిజెపి ఎంపీలు స్పందించక పోవడం,బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించకపోగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆత్మనిర్భర భారత్ నిర్మాణమే లక్ష్యంగా ఉన్నదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పొగడ్తలతో ముంచెత్తడం సిగ్గుచేటు అన్నారు. 8మంది బిజెపి ఎంపీలను గెలిపించి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చివరకు నిరాశే మిగిలిందన్నారు.కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టు అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రస్తావించకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు విజ్ఞప్తులు బుట్ట దాఖలయ్యాయి అన్నారు.బడే భాయ్ అని పొగడ్తలతో ముంచెత్తిన చోటే బాయ్ రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీ మొండిచేయి చూపెట్టారని ఎద్దేవా చేశారు.పార్లమెంటులో బిఆర్ఎస్ పార్టీ ఎంపీల ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈ బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు షర్ఫుద్దీన్ హమేద్.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం విజయవంతం



కందుకూరు, మేజర్ న్యూస్( జులై 26): లయన్స్ క్లబ్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం విజయవంతం అయింది. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఫెర్టిలిటీ సెంటర్, బూన్ ఐ వి ఎఫ్ పార్టీలిటీ సెంటర్ సౌజన్యంతో శనివారం కందుకూరు మండల పరిధిలోని భూలక్ష్మి మెమోరియల్ హాస్పిటల్ నందు ఉచిత సంతాన సాక్ష్యం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా పర్టిలిటీ సెంటర్ డాక్టర్ శ్రావ్య తాళ్లపు రెడ్డి గారు రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి , ఒత్తిడి , ఆహారపు అలవాట్లు , లేట్ మ్యారేజేస్ మొదలైన కారణాల వలన ఇన్ఫర్టిలిటీ శాతం పెరుగుతోందన్నారు. ఈ శిబిరంలో 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 12 మందిని నగరం లోని పర్టిలిటీ హాస్పిటల్ కు సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల ప్రెసిడెంట్ సురసాని విటల్ రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్తా, జనరల్ సెక్రెటరీ పాక్స్ డైరెక్టర్ తీగల జగదీశ్వర్ రెడ్డి, హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఏఎంసి మాజీ చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 26): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జడ్డు చిన్నపురెడ్డి సోదరుడు జడ్డు ధన్‌రాజ్‌రెడ్డి భార్య జడ్డు లావణ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి గురువారం మండల పరిషత్ తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, ఇర్విన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి శివగౌడ్, ఉపాధ్యక్షులు బద్ది సైదులు, మృతురాలి కుటుంబీకులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మృతురాలి భర్త జడ్డు ధన్‌రాజ్‌రెడ్డి, ఆయన సోదరుడు జడ్డు రాజారెడ్డి, కుటుంబీకులు ఉన్నారు.

# మామిడిపల్లి గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండుగ



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26):మహేశ్వరం నియోజకవర్గంలోని మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి పాల్గొని గ్రామంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని గ్రామ దేవతలను మొక్కు కోవడం జరిగిందని మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్ది రాజశేఖర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి స్థానిక కార్పొరేటర్లు చుక్కా శివకుమార్ పవన్ కుమార్ వెంకటేశ్వర్లు నందీశ్వర్ ఊరి పూజారులతో ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 26): మండలంలోని కొత్తగూడా ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బదిలీ పై ఉపాధ్యాయులకు సన్మానం చేశారు . గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు మల్లిక, కవిత రాణి, ఎండీ నాజిబ్ లకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో సరిత ఎంఈఓ మనోహర్ పాల్గొన్నారు. సామాజిక సేవకులు తాళ్ల నరేందర్ పూల మాల శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ కోఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్, అంగన్వాడీ టీచర్ సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో పెన్షన్స్ పెంపు ప్రస్తావన లేదు

● బడ్జెట్ కేటాయించకుండా వికలాంగులను మోసం చేసిన ప్రభుత్వాలు ● ఎన్‌పిఆర్‌డి వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసనగా




నిరసన తెలుపుతున్న ఎన్‌పిఆర్‌డి సంఘ సభ్యులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 26)ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు బడ్జెట్ కేటాయింపులలో నిధుల కోతకు నిరసనగా వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షుడు జె దశరథ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సాధికారతకు 2024-25 బడ్జెట్లో 1225.27 కోట్లు కేటాయించి గత సంవత్సరం బడ్జెట్తో పోల్చితే 0.02 శాతం పెంచిందన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం బడ్జెట్ లో 5శాతం నిధులుకేటాయించాలి. వికలాంగుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాల కోసం కేవలం 615.33కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. వికలాంగుల సహాయ పరికరాల కొనుగోలు కోసం 315 కోట్లు కేటాయించారు ఈ నిధులతో పరికరాలు అందరికి అందని ద్రాక్షగానే ఉంటుందన్నారు. దీన్ దయాల్ వికలాంగుల పునరావాస పథకాన్ని అర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు మాత్రం పెంచకుండా 165 కోట్లు కేటాయించిందన్నారు. 2016 ఆర్‌పిడబ్ల్యుడి, నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, రెహబిలిటేషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా వంటి కీలక చట్టాల అమలుకు 135 కోట్లు కేటాయించడం అంటే చట్టాల అమలు నుండి కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడమే అవుతుందన్నారు. సమాజంలో అత్యంత వెనకబడిన వికలాంగుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వంకు ఉన్న చిత్తశుద్ధి ఎప్పటిదో బడ్జెట్ కేటాయింపులు చూస్తే అర్థం అవుతుందని అన్నారు. ఇందిరా గాంధీ నేషనల్ డిసెబుల్డ్ పెన్షన్ పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. 2011నుండి కేవలం 300 రూపాయల పెన్షన్ మాత్రమే ఇస్తున్నారని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం ఎన్‌పిఆర్‌డి వికారాబాద్ టౌన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పరిగి మండల ఉపాధ్యక్షులు ఈ భీమయ్య, ఎండి షకిల్, కమిటీ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుధీర్



మురుగునీటి కాలువను పరిశీలిస్తున్న అధికారులు

నవాబుపేట మేజర్ న్యూస్ (జులై 26)ః మండల పరిధిలోని దాతాపూర్, పులిమామిడి గ్రామాల్లో సిసి రోడ్లు మురుగు కాలువలను జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుధీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుండడంతో ప్రజలకు అప్రమత్తం చేయాలని అదే అదే విధంగా పరిశుభ్రత పాటించాలని ఆయన అన్నారు. ఎక్కడ నిలువ ఉన్న నీరును ఉంచకూడదని గ్రామ ప్రజలకు మరియు పరిశుద్ధ కార్మికులకు సూచించారు. నీరు నిలవడంతో డెంగు దొమలో మలేరియా దోమలు టైఫాయిడ్ లాంటి వ్యాధులు ఉండే స్థావరాలు అని అన్నారు. దీనిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిశుభ్రతగా ప్రవర్తనంగా ఉండాలని అన్నారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో అనురాధ పంచాయ తీరాజ్ ఏఈ ప్రణీత్ , ఎమ్మార్వో జయరాం,నాగిరెడ్డి, బలవంత రెడ్డి లు ఉన్నారు.

## నేడు కొడంగల్‌కు రానున్న ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 26): హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ శనివారం కొడంగల్‌కు రానున్నట్లు పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు కొడంగల్ పట్టణంలోని రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో జరిగే సమావేశానికి ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ హాజరు కానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఎంఐఎం కార్యకర్తలు, నాయకులు, మైనారిటీ, ముస్లిం సోదరులు సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం



నరేష్

దోమ, మేజర్‌న్యూస్ (జులై 26)ః కేంద్ర బడ్జెట్పై అసెంబ్లీలో తీర్మానం చేస్తే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎందుకు రాలే శుక్రవారం నాడు అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర బడ్జెట్పై విమర్శలు చేస్తున్నారని బడెంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ అన్నారు. . వ్యవసాయ రంగానికి 70 వేల 659 కోట్ల కేటాయించడం అర్హనీయమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా చేసి చూపిస్తుందనికాంగ్రెస్ ప్రభుత్వం రైతంగ అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ప్రథమ కర్తవ్యం అని ఆయన తెలియజేశారు.

# కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కడా ప్రత్యేకాధికారి, తహసీల్దార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 26): కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అంగడిరైచూర్‌లో 9, అన్నారంలో 4, అప్పాయిపల్లిలో 2, చిన్ననందిగామలో 5, చిట్లపల్లిలో 8, కస్తూర్ పల్లిలో 6, కొడంగల్‌లో 35, నాగారంలో 2, పర్సాపూర్‌లో 8, పెద్దనందిగామలో 1, ప్యాలమద్దిలో 3, రావుల్‌పల్లిలో 8, రుద్రారంలో 8, టేకుల్‌కోడ్‌లో 5, ఉడిమేశ్వరంలో ఒకరికి కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, ఎండీ.ముస్తాక్, ఓం ప్రకాశ్, రెవెన్యూ సిబ్బంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమాలో మార్పులు చేర్పులకు ఆగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాలి

★ మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 26)ః దౌల్తాబాద్ మండల పరిదిలో ఉన్నా గ్రామాల పరిధిలో ఉన్నా రైతులు కొత్త పట్టాదారు రైతు లకు జూన్ 28 వరకు పట్టా బుక్ వచ్చిన అయినా వారికి ఇంతవరకు కూడా రైతు బీమా చేసుకోలేకపోయినా రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలని ఏఈఓ వినయ్ కుమార్ తెలిపారు. గతంలో రైతు బీమా చేసుకున్నా రైతులు గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు పుట్టిన తేదీ గాని లేదా మార్పు చేసుకొని ఉన్నా లేదా ఇది వరకు నామినీ ఉన్న వారు చనిపోయిన కూడా మరొక నామినీ ఆధార్ కార్డు పెట్టుకొని రైతు బీమాకు మండల వ్యవసాయ విస్తరణ అధికారి వైష్ణవి ని కలిసి దరఖాస్తు చేసుకోగలరని ఏఈఓ వినయ్ కుమార్ తెలిపారు. ఈ అవకాశం ఆగస్టు 5 వరకు రైతు బీమా వయసు 18 సంవత్సరాల అలా నుండి 59 సంవత్సరలు గల వయస్సు వారు రైతు బీమా దరఖాస్తు చేసుకోవచ్చునీ అన్నారు. రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో రైతు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు ఆధార్ కార్డు దరఖాస్తు ఫారం తీసుకొని సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు.

## ఇళ్ల మధ్యలో మురుగు..ఇబ్బందుల్లో ప్రజలు



పర్సాపూర్‌లో ఇళ్ల మధ్యలో మురుగునీరు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 26): కొడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో ఇళ్ల మధ్యలో మురుగు నీరు నిలిచి ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్థులు వాపోయారు. గ్రామంలోని బీసీ కాలనీలో జీడీ పకీరప్ప ఇంటి వెనక ఇళ్ల మధ్యలో మురుగునీరు నిలిచి పెద్ద గుంతగా మారడంతో దోమలు, ఈగల బెడదతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో ఇళ్ల మధ్యలో ఉన్న మురుగునీటి గుంతను పూడ్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాత కొడంగల్‌లో ఎల్లమ్మ దేవతకు బోనాలు



ఎల్లమ్మ దేవతకు బోనాలు తీసుకెళ్తున్న గ్రామస్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 26):
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్‌లో శుక్రవారం కట్ట మైసమ్మ దేవతకు బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, గంధం, వేపాకు, పూలు తదితర వాటితో అందంగా అలంకరించిన బోనాలతో గ్రామంలోని పురవీధుల మీదుగా బయలుదేరి ఆలయంలో ప్రత్యేక నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, అశోక్, మోహన్, వెంకటేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

● కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి



రుద్రారంలో సమస్యలను తెలుసుకుంటున్న కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 26): గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి అన్నారు. రుద్రారం గ్రామంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, పాఠశాల ప్రహరి, విద్యుత్, జుంటుపల్లి రోడ్డు సమస్యల గురించి ఇటీవలే కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శుక్రవారం కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి గ్రామానికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు వెంకటయ్యగౌడ్, సాయిలు, అంబయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆషాడమాసం శుక్రవారం పురస్కరించుకొని అమ్మవార్లకు శాఖాంబరి అలంకరణ చేసిన ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ, ఈవో సుధాకర్ రెడ్డి మరియు దేవస్థాన సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు...

కీసర,మేజర్‌న్యూస్ః

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలేవి?

- భయభ్రాంతులకులోనవుతున్న మండల ప్రజలు
- వ్యాక్సిన్ ద్వారా కుక్కల కుటుంబ నియంత్రణ చర్యలు తీసుకోవాలి



కీసర ప్రధాన దారి గుండా వీదికుక్కలు.

కీసర,మేజర్న్యూస్:కీసర మండలంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రజలపై దాడులు చేస్తూ గాయ పరుస్తున్నాయి. పిల్లలే కాక పెద్దలు కూడా కాలనీలలో ఒంటరి బయటి కెళ్లాలంటే భయభ్రాంతులకు లోనవుతున్నారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల వెంట తిరిగే కుక్కలతో నిత్యం వాహనదాలరుకు, నడకదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వం కుక్కలకు వ్యాక్సిన్లు చేయడం కాని వాటి నియంత్రణకు సరైన చర్యలు తీసుకోకపోవడంతో జనాలపై దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఈ మధ్యకాలంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై హైకోర్టు మొట్టికాయ వేసినా ప్రభుత్వంలో చలనం లేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల దాడుల నియంత్రణకు కీసర మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి కార్యదర్శులు చర్యలు తీసు కోవాలని, వీధి కుక్కలకు వ్యాక్సిన్ వేసి కుటుంబ నియంత్రణ చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో ప్రతి రోజు వీది కుక్కల దాడులలో పెద్దలు తీవ్రంగా గాయపడడం, చిన్నారులు చనిపోతున్నట్లు, వీదిల్లో సంచరిస్తున్న కుక్కలతో మేకలు, గొర్లు, కోళ్లు ప్రాణాలిడుస్తున్నట్లు అనునిత్యం సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నా సంబంధిత అధికారులు వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవడం లేదనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా కీసర మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి కార్యదర్శులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సూర్య దినపత్రిక రంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ గణేష్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- టీయుడబ్ల్యూజే(ఐజెయు) వికారాబాద్ జిల్లా శాఖ

వికారాబాద్,మేజర్న్యూస్(జూలై26) : రంగారెడ్డి జిల్లా సూర్య స్టాఫ్ రిపోర్టర్ గణేష్ పై జరిగిన హత్యాయత్నంను వికారాబాద్ టీయుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కుమ్మరి రాఘవేందర్ లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో ఖండిచారు. ఈ ఘటన పై ఉన్నత అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోని, బాధితుడికి న్యాయం చేయాలని తెలిపారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే ఒక జర్నలిస్టుపై ఇలా దాడికి పాల్పడిన సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని వారు కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# మురుగు సమస్యకు... స్పందించిన మున్సిపల్ అధికారులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 26):సూర్య పత్రిక కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో 18వ వార్డులో గత రెండు నెలలుగా మురుగునీరు ఇంట్లోకి చేరి జనం అవస్థలు పడుతున్నారు.ఈ సందర్భంగా మంగళవారం 23న సూర్య దినపత్రికలో మురుగనీరు ఇంట్లోకి...జనం వీధిలోకి అనే శీర్షికతో ప్రచారమైన కథనానికి మున్సిపల్ అధికారులు గురువారం స్పందించి చర్యలు చేపట్టారు.18వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ అధికారులు,శానిటేషన్ అధికారులు, సిబ్బంది కలిసి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టారు.ఎగువ నుండి దిగువకు వెళ్లకుండా ఆగిన డ్రైనేజీ మురుగునీరు వెళ్లే విధంగా గల్ఫర్ మెషిన్ తో క్లీన్ చేయించారు.మురుగునీరు ఆగిన చోట ఆయిల్ వాటర్ బెలూన్స్ ఉపయోగించి దోమల లార్వా వృద్ధి చెందకుండా అరికట్టారు.అనంతరం వీధులలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేసి ఇళ్లలోకి దోమలు ప్రవేశించకుండా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపడుతున్నామన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైతే డ్రైనేజీ నీరు ఆగుతోందో తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల ఆరోగ్యలను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, మున్సిపల్ అధికారి రతన్,శానిటేషన్ అధికారి శ్రీనివాస్,సూపర్ వైజార్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ విపత్తు జరిగినా ముందుండేది ఫైర్ సిబ్బందే



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న బోయిని సంతోష్.



ఫైర్ సిబ్బంది సూర్యప్రకాశ్ రెడ్డి తో కలిసి నియామ పత్రం తీసుకుంటున్న బి.సంతోష్.

దోమ, మేజర్ న్యూస్ (జులై 26)ః దోమ మండల కేంద్రానికి చెందిన బోయినీ సంతోష్ కుమార్ ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంట్‌లో డ్రైవర్ ఆపరేటర్ పోస్ట్‌కు ఎంపికైయ్యడు. శుక్రవారం హైదరాబాద్ నగరంలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఫైర్ మెన్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఫైర్‌మెన్ అభ్యర్థులు నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకొన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సిఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు సూర్య ప్రకాష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం భరోసా

-ఎమ్మెల్యే కాలె యాదయ్య



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 26) ఃపేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని 96మంది లబ్దిదారులకు మంజూరైన రూ.37లక్షల64వేల500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని, పేదల ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అవసరమైన చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం అని, ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, నరేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తదితరులు

కందుకూరు, మేజర్ న్యూస్( 2601):
మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడు తుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి శుక్రవారం ముఖ్యనాయకుల సమావేశంలో తెలిపారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో ఉదయం 11 గంటలకు టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉంటుందని, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మ రెడ్డి హాజరువుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూతు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కీ చెందిన అనుబంధ సంఘం నాయకులు, అందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కృష్ణ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి,మండల్ కో -ఆర్డినేటర్ మొహ్మద్ అఫ్జల్ బేగ్,సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ పాండు, బొమ్మకూరి ప్రశాంత్ కుమార్,సరికొండ జగన్,సూరసాని వీరారెడ్డి,గోరెంకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ డెలివరీ సకాలంలో నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



రైస్ మిల్లును సందర్శించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

వికారాబాద్,మేజర్న్యూస్(జూలై26)ఃసీఎంఆర్ డెలివరీ సకాలంలో నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని జిల్లాఅదనపు కలెక్టర్(రెవిన్యూ)లింగ్యా నాయక్ ఆదేశించారు.శుక్రవారం ఆయన వికారాబాద్ మండల పరిధిలోని వెంకటరమణ రైస్ మిల్లును సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వానాకాలం సీజన్ (ఖరీఫ్) 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (ఎఫ్.సి.ఐ) మిగిలిన వాటిని రోజువారీగా, వారం వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి ఆగస్టు నెల 15వ తారీకు లోపల మిల్లర్‌లు డెలివరీ చేయాలని ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి,పౌరసరఫరాల మేనేజర్ డిఎం (సి.ఎస్) మరియు డిటి (ఎన్ఫోర్స్మెంట్స్) నిరంతర పర్యవేక్షణ జరిపి త్వరితగతిన సీఎంఆర్ టార్గెట్స్ పూర్తి చేయాలని అన్నారు.అదేవిధంగా సిఎంఆర్ మొదలుపెట్టని రైస్ మిల్లర్లకు సీఎంఆర్ మొదలుపెట్టి త్వరగా ఎఫ్.సి.ఐకి డెలివరీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ సుగుణ బాయి తదితరులు ఉన్నారు.

# సంస్కృతి టౌన్ షిప్ సెక్యూరిటీ గార్డుల తొలగింపును మానుకోవాలి

● ఏ.ఐ.టి.యు.సి డిమాండ్ ● లేదంటే ఉద్యమం తప్పదు
● జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 26)ః మేడ్చల్ జిల్లా పోచారం మునిపాలిటీ, ఘట్కేసర్ మండలం లోని సంస్కృతి టౌన్షిప్ లో గత 20 ఏళ్ల నుంచి సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న 70 మంది కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వకుండా అక్రమంగా విధుల నుంచి తొలగించుటకు ప్రయత్నిస్తున్న యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఏ. ఐ.టి.యు.సి డిమాండ్ చేసింది. శుక్రవారం ఈ మేరకు ఏ.ఐ.టి.యు.సి నాయకులు జిల్లా కలెక్టర్ కు కలెక్టరేట్ లో వినతి పత్రాన్ని దాఖలు చేశారు.

అనంతరం వారు మీడియాకు వివరాలు వెల్లడిస్తూ... పోచారం సంస్కృతి టౌన్ షిప్ లో 2080 ప్లాట్లకు సంబందించి సెక్యూరిటీ గార్డులుగా గత 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్నటువంటి కార్మికులు రూ. 5000ల నుంచి రూ. 9900ల వేతనం తీసుకుంటూ పనిలో కొనసాగుచు న్నప్పటికీ ఈ.ఎస్. ఐ,పీ.ఎఫ్ సౌకర్యం కూడా కల్పించని యాజమాన్యం ఈ మద్య కొత్త సెక్యూరిటీని నియమించుకుంటామని, మీరందరూ ఆగస్టు 1 నుంచి విధులలోకి రావద్దని కార్మికులను బెదిరింపులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్మికులంతా, బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలని, టౌన్షిప్ పరిసర ప్రాంతములలో నివసిస్తూ అతి తక్కువ వేతనం వచ్చినప్పటికి సర్దుకు పోయి విదులు నిర్వయిస్తున్నారని, ఈ విషయం పై విచారణ జరిపించి కార్మికుల కు న్యాయం చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. ఏజెన్సీ యాజమాన్యం నిర్ణయాన్ని ఉపసంహరించుకుని యెడల ఉద్యమం చేపట్టక తప్పదని ఏ.ఐ.టి.యు.సి హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఏ. ఐ.టి.యు.సి మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, ఏ. ఐ.టి.యు.సి రాష్ట్ర నాయకులు రవి చంద్రన్, జయ చంద్ర, ఘట్కేసర్ సి.పి.ఐ కార్యదర్శి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ దేవతకు బోనాలు



మెట్లకుంటలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



తుంకిమెట్లలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

బొంరాస్పేట్, మేజర్ న్యూస్ (జూలై 26): బొంరాస్పేట్ మండల పరిధిలోని మెట్లకుంట, తుంకిమెట్ల గ్రామాల్లో శుక్రవారం గ్రామ దేవత పోచమ్మకు గ్రామస్థులు బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆయా గ్రామాల్లోని పురవీధుల మీదుగా ఊరేగింపుగా వెళ్లి ఆలయాల్లో ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక నైవేధ్యాలతో మొక్కులు తీర్చుకున్నారు.

# సీఎస్ఆర్ పథకం కింద మౌలిక వసతులు కల్పిస్తున్నాం

## అలియబాద్ బయాలాజికల్ ఈ - లిమిటెడ్ కంపెనీ





శామీర్పేట, మేజర్ న్యూస్ (జులై 26) : ప్రభుత్వ కార్యాలయాల్లో తమ కంపెనీ సీఎస్ఆర్ పథకం కింద అవ సరమైన మౌలిక వసతులు కలిపిస్తున్నామని, ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని బయోలాజికల్ ఈ - లిమిటెడ్ కంపెనీ సీఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం శామీర్పేట మండలం అలియాబాద్ లోని ప్రభుత్వ పల్లె దవఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) లో అవసరమైన కొత్త వీల్ ఛైర్స్, టేబుల్స్, వాటర్ డిస్పెన్సరీ, మెడికల్ స్టోర్ ర్యాక్స్, ఫర్నీచర్, సోలార్ వసు వులను సీఎస్ఆర్ పథకం కింద బయోలాజికల్ ఈ లిమిటెడ్ కంపెనీ సీఈఓ లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅలియాబాద్ లోని పల్లె దవఖానలో ప్రజలకు సహకారమందించాలనే ఉద్దేశ్యంతో రూ. 7 లక్షలతో తమ కంపెనీ ద్వారా వస్తువులను అందజేసినట్లు వివరించారు. ప్రజలకు అవ సరమైన వస్తువులను అందజేసి సహకారమందించడ మే తమ కంపెనీ ధ్యేయమని ఆయన తెలిపారు. తమ కంపెనీ ద్వారా సీఎస్ఆర్ పథకం కింద సమాజ సేవ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజ లకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రు ల్లో తమ కంపెనీ ద్వారా ప్రజల కోసం ఆరోగ్య పరికరాలను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం ఈ సందర్భంగా పల్లె దవఖాన పరిసరాల్లో బయోలాజికల్ కంపెనీ సీఈఓ, మాజీ సర్పంచ్ గుర్క కుమార్, గ్రామ నాయకులు వనమహోత్సవంలో మొక్కలను నాటి నీరు పోశారు.

ఈ కార్యక్రమం నాయకులు వనమహొత్సవం లో మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి మాజీ అధ్యక్షుడు కమఠం క్రిష్ణారెడ్డి, బయోలాజీకల్ ఈ లిమిటెడ్ ప్రతినిధులు రుద్రరాజు ప్రభాకర్, క్రిష్ణచైతన్య, శామీర్పేట పిహెచ్సీ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సంగీత, సిబ్బంది, గ్రామనాయకులు పాల్గొన్నారు.

# పడకేసినా పాలన

## దాదాపూర్కు రాకపోకలు బంద్



అద్వానంగా మారిన రోడ్డు

దోమ, మేజర్న్యూస్ (జులై 26)ః నిరంతర ఎంతో మంది ప్రయాణికులతో రద్దీగా ఉండే గడిసింగపూర్ దాదాపూర్ బిటి రోడ్ పాలకుల అస్తవ్యస్త పాలనతో ప్రభుత్వ తెలంగాణ స్టేట్ ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపూర్ గ్రామంలోని బిటి రోడ్ ప్రస్తుత వర్షాలకు గుంతలుగా ఏర్పడి ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ విషయంపై స్పందించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం. ఇక్కడ గత వారం పరిగి-కోస్గి బస్సు బురదలో ఇరుకుపోవడం గమనించిన తెలంగాణ స్టేట్ ఆర్టీసీ పరిగి డిపో బస్సులు ఈ దారిలో బస్సులను నడిపించడానికి ససేమిరా అంటూ బస్సులను నిలిపివేసింది. ఎంతో మంది ప్రయాణికులను తన గమ్యాలకు చేర్చే ఏకైక సౌకర్యం దోమ మండల పరిధిలోని దాదాపూర్ నుండి సులువుగా ఉండడటంతో శుక్రవారం దాదాపూర్ కి రావాల్సిన బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు అధికారుల మీద దుమ్మెత్తిపోస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ గ్రామాలకు వెళ్ళడానికి ప్రభుత్వ బస్సులు రాకపోవడంతో ప్రైవేటు వాహనాలకు భారీమొత్తంలో ఇస్తేనే వెళ్లే పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఈ దారిలో ఏర్పడిన గుంతలను త్వరగా మరమ్మత్తులు చెయ్యాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు. బి ఆర్ ఎస్ పాలనలో 3 సార్లు మరమ్మత్తులు చేపించడం జరిగింది- గురుచరణ్ గౌడ్బి ఆర్ ఎస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తలు దాదాపూర్ గ్రామంలోని బిటి రోడ్ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో కూడా గుంతలుగా ఏర్పడింది, కానీ ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ గుంతలను మరమ్మత్తులు చెయ్యడానికి సంబంధిత అధికారులకు, అప్పటి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లితే వెంటనే స్పందించి గ్రామ కార్యదర్శితో మాట్లాడి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడంతో గ్రామ పంచాయతీ నిధులతో బి టిరోడ్డుకి మరమ్మత్తులు చేపించడం జరిగింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజల అవసరాలను పట్టించుకునేందుకు ఏమ్మెల్యేకు గాని, సంబంధిత అధికారులకు గాని వీలు లేకుంగా పోయింది. ప్రస్తుత ఏమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ప్రజల అవసరాలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారు.

దాదాపూర్ లాంటి పెద్ద గ్రామానికి సరైన సౌకర్యాలు కల్పించకపోవడం చాలా బాధాకరం. గ్రామపంచాయతీలు ప్రత్యేకాపాలన కింద ఉన్నప్పటికీ కనీసం ఇలాంటి పనులను చెయ్యడానికి నిధులు లేవనడం ఈ ప్రభుత్వ చేతకానితనం అర్థం అవుతుంది. ఎంతో మంది ప్రయాణికులు నిరంతరం ప్రయాణించే ఇలాంటి దారిలో ప్రభుత్వ బస్సులు రోడ్ గుంతలుగా ఉంది అని కారణంతో రాకపోవడం చాలా బాధాకరం, కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలనిబి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు గురుచరణ్ గౌడ్ గ్రామస్తులు కోరుతున్నారు.

# జిల్లాలో ఏడు పిజీయోథెరపిస్టు పోస్టులు ఖాళీ

● వికారాబాద్ జిల్లా విద్యాశాఖాధి కారిణి రేణుకా దేవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (జూలై26): వికారాబాద్ జిల్లాలో మోమిన్ పేట, మర్పల్లి, నవాబబు పేట, వికారాబాద్, ధారూర్, చౌడాపూర్, కోటపల్లి మండలాల్లో ప్రత్యేక అవసరాలు గల (సిడబ్ల్యూ_ఎస్ఎన్) విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయుటకు అవసరమైన ఫిజియోథెరపిస్ట్ పోస్టులకు అర్హులైన బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ తోపాటు పారా మెడికల్ అసోసియేషన్లో రిజిస్ట్రేషన్ కలిగిన వారి నుండి దరఖాస్తులు కోరనైనదని జిల్లా విద్యాశాఖాధికారిణి రేణుకాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పై అర్హతలు కలిగిన జిల్లాకు చెందిన స్థానిక అభ్యర్థులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వికారాబాద్ లో తమ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ వరకు సమర్పించాలని ఆమె తెలిపారు.

# ఘనంగా మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూలై 26): తలకొండపల్లి మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సి.ఎల్ శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండలంలోని వెల్‌జాల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, శ్రీనివాస్‌యాదవ్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్ హాజరై పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి అరుణాచల ఇన్‌ఫ్రా డెవలపర్స్ వెంచర్‌లో జన్మదిన కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. అంతకుముందు వెల్‌జాల్ గ్రామ సమీపంలోని దేవుడి గుట్టపై గల వేదాద్రి లక్ష్మినర్సింహ్మస్వామి ఆలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎంపిపి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయనను పార్టీ శ్రేణులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ తనపై ఎనలేని అభిమానం చూపి జన్మదిన వేడుకలను ఆడంబరంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవులతో నిమిత్తం లేకుండ అనునిత్యం ప్రజల పక్షాన నిలిచి పార్టీ శ్రేణులందరికి అండగా వుంటానని తెలిపారు. అదే విధంగా వెల్జాల్‌తో పాటు కడ్తాల్, ఆమనగల్లు పట్టణాలలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్, తలకొండపల్లి సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్, కడ్తాల్ మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డి, ఏఎంసి మాజీ డైరెక్టర్ నూకం శేఖర్, మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మినారాయణగౌడ్, బన్సిలాల్, శ్రీకాంత్, రవి, యాదయ్య, జోలం వెంకటయ్య, లింగంగౌడ్, చంద్రయ్య, రాములు, విజయ్, రమేష్,, మోహన్‌రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, శరత్‌చంద్రశర్మ, శేఖర్, రాజు, మండెల కృష్ణయ్య, విజేందర్, నరేందర్‌గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న - అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ మరియు మల్లాపూర్ గ్రామాలలో బోనాల ఉత్సవాల సందర్భంగా గ్రామ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అందెల. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ... బాలాపూర్ మరియు మల్లాపూర్ గ్రామస్తులకు బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మలగన్న అమ్మవారి ఆశీస్సులు యావత్ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ బిజెపి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు , నవారు శ్రీనివాస్ రెడ్డి , పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, జోరల ప్రభాకర్, గడ్డం వెంకటేష్, దొడ్డి శ్రీశైలం, గుండె నాగార్జున బాబు, కళ్లెం లక్ష్మారెడ్డి, వరికుప్పల వెంకటేష్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, క్యారగారి అరవింద్ కుమార్, గుండె గణేష్ బాబు, గడ్డం మధు, తేజ, అరుణ్ కుమార్, మల్లేష్, గణేష్, బబ్లు, పవన్ కుమార్, ప్రవీణ్ గౌడ్, శివ బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెన్షన్‌దారులకు బట్టల పంపిణీ

-తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామంలో సేవ కార్యక్రమలు చేస్తా -పెద్దోళ్ల దయాకర్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 26) ః చేవెళ్ల మాజీ జడ్పీటీసీ, దివంగత పెద్దోళ్ల పర్మయ్య 6వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామంలోని పెన్షన్‌దారులకు తండ్రి జ్ఞాపకార్థంగా కుమారుడు పెద్దోళ్ల దయాకర్ కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.... తన తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలకు రూ.25వేల చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో తన తండ్రి జ్ఞాపకార్థంగా ప్రతి ఇంటికి మొక్కలు అందిచానని తెలిపారు. మునుముందు మరిన్ని సేవ కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, గ్రామాభివృద్దికి తనవంతు సహకారం అందిస్తానని వెల్లడించారు.

# మార్కెట్‌లోకి క్లియర్ ప్రీమియం వాటర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్యాకేజ్డ్ వాటర్ సెగ్మెంట్‌లో అగ్రగామిగా ఉన్న క్లియర్ ప్రీమియం వాటర్ హైదరాబాద్ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. అహ్మదాబాద్‌కు చెందిన ఈ సంస్థ మిగిలిన నీటి సంస్థలతో పోలిస్తే కనీసం ఐదు కీలక భేదాలను కలిగి ఉంటుంది. క్లియర్ ప్రీమియం వాటర్ వ్యవస్థాపక సీఈఓ నయన్ షా మాట్లాడుతూ, "నాణ్యమైన స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో మార్కెట్‌లోకి ఈ నీటిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇందుకోసం వినియోగదారులకు అవగాహన కల్పించడం ముఖ్యమైనదిగా భావిస్తున్నామన్నారు. మా వినియోగదారులకు అవసరమైన మొత్తం సమాచారాన్ని ముందస్తుగా అందిస్తున్నామన్నారు.

# వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 26): తెలంగాణ ప్రభుత్వం వికలాంగులను విస్మరించిందనిఆ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను ఫరూఖ్‌నగర్ మండల పరిషత్‌కార్యాలయం ఎదుట శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆశన్నగారి భుజంగరెడ్డి మాట్లాడుతూ.. 12శాతం ఉన్న వికలాంగుల సంక్షేమంపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనడానికి నిదర్శనం వార్షిక బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడమేనన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.29.816కోట్లను కేటాయించారని, ఆ నిధుల ద్వారా ఆసరా పించన్ల పెంపు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల్లో చేయూతకు నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పాత సీసాలో కొత్త సారా మాదిరిగా ఉందని, వికలాంగులను విస్మరిస్తే రాబోయే రోజుల్లో ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, అబ్బె సంతోష, కుసుమ, మనీల, మల్లేష్, నర్సింహులు, బాల్‌రాజ్, ఆంజనేయులు, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్

- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 26) : రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.రఘు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి రఘు పాల్గొని మాట్లాడారు. రూ.2.91లక్షల కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ అనుభవానికి నిదర్శనమన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.72,659కోట్లను కేటాయించడం వ్యవసాయ రంగపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందన్నారు. గృహజ్యోతి పథకానికి రూ.2400కోట్లు, మహాలక్ష్మీ పథకం ఉచిత గ్యాస్ సిలిండర్‌కు రూ.723కోట్లు, విద్యారంగానికి రూ.21వేల కోట్లు, రెవెన్యూ వ్యయం రూ.2.20లక్షల కోట్లు, మూలధన వ్యయం రూ.33.487కోట్లుగా పేర్కొన్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టనటువంటి వార్షిక బడ్జెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, బస్వం, శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్లో శాఖాంబరి ఉత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26): మీర్పేట్ లోని నాగార్జున మంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం శాకంబరీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రకరకాల కూరగాయలతో అలంకరించిన అమ్మవారి రూపం విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు... పండ్లు కూరగాయలు ప్రకృతి మానవాళికి అందించిన గొప్ప వరం అని అన్నారు. ఆయా ఋతువులలో లభించే పండ్లు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెంపొంది ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. పోషక విలువలపై చిన్నారులకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులు జంక్ ఫుడ్ కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విఠల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహేష్ ఇన్చార్జీలు దుర్గ సంధ్య ప్రశాంతి రాధిక ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఘనంగా సి.ఎల్ శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 26): తలకొండపల్లి మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ సీనియర్ నేత సి.ఎల్ శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జన్మదిన కేక్ కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పంతూ నాయక్, దోనాదుల కుమార్, మాజీ సర్పంచ్ సోనా శ్రీనునాయక్, బిఆర్ఎస్ నాయకులు గుత్తి బాలస్వామి, రమేష్ నాయక్, వడ్డే వెంకటేష్,, పూసల భాస్కర్, రమేష్‌నాయక్, లండం యాదయ్య, చలిచీమల సతీష్, కొమ్ము ప్రసాద్, వడ్డేమోని శివకుమార్, మద్దూరి ఆనంద్, రాము, నిరంజన్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తే... వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

● పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సంయమనంతో పని చేయాలి ● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 26): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తే తెలంగాణ రాష్ట్రం లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేన ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ.వెంకట నారాయణ రెడ్డి(ఏవిఎన్) అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... దేశంలో మూడవసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు .రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటినుండే పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు . వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిచేలా సంయమనంతో కష్టపడి,పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు.

జిల్లా రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల లో ఎంతో కష్ట పడిన మనం ఆశించిన ఫలితాలు సాదించలేక పోయినం,కానీ అదే ఉత్సాహం తో పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసి కార్యకర్తల కృషితో ఘనమైన విజయం సాదించినం అని అందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు పెద్ద దిక్కుగా మన ఎంపీ ఈటెల రాజేందర్ మనకు వచ్చారు.కనుక మన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనమైన విజయం సాదించాలని అన్నారు.

మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో తాను అధికారంలోకి రావడానికి వారు వీరు అని తేడా లేకుండా సబ్బండ వర్గాల నిర్లక్ష్యానికి గురి చేస్తూ పెట్టిన బడ్జెట్ పై రాష్ట్ర ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ప్రభుత్వ మోసగాడు కేసీఆర్ నేటి నయా మోసగాడు రేవంత్ రెడ్డిలకు కర్రు కాల్చి వాత పెట్టేలా ఫలితాలు బిజెపి పార్టీకి పట్టం గట్టేలా అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.అనంతరం కార్గిల్ దివస్ సందర్భంగా.. జవాన్ లను స్మరిస్తూ రిటైర్డ్ ఆర్మీ యోధులను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలోనాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, సీనియర్ నాయకులు బుద్ధి శ్రీనివాస్,బిక్కు నాథ్ నాయక్, కొమ్మిడి శోభా రెడ్డి,ప్రధాన కార్యదర్శి లు తిరుమల రెడ్డి,విజయ కుమార్,అచ్చిని నర్సింహా,అమరం మోహన్ రెడ్డి, మునిగంటి సురేష్,శ్యామ్ సుందర్,నాగారం అధ్యక్షుడు బద్దవరం వేణు గోపాల్,కౌన్సిలర్లు జిల్లా మహిళ అధ్యక్షురాలు లక్ష్మి వేణు గోపాల్,బిజ్జ శ్రీనివాస్ గౌడ్,మరియు కొమ్మిడి శోభ,వెలగ పూని సరితా,బండారు పవన్ రెడ్డి, బాల్ రాజు,బుచ్చి రెడ్డి, మహేష్,బాలేష్,అక్కల సురేష్ ,కిషోర్ గౌడ్,చిత్తరాంజన్ రెడ్డి,రాజి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సతీష్ గౌడ్, వివిధ రాష్ట్ర,జిల్లా,మండల పదాది కారులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్మీ యోధులను సన్మానిస్తున్న దృశ్యం





# మత్తులో యువత జీవితాలు చిత్తు...!

● గంజాయి మైకంలో మైమరచిపోతున్న యువతరం ● చీకటిమయమైపోతున్న జీవితాలు ● సిగరెట్ల రూపంలో జోరుగా విక్రయాలు ● గంజాయి దమ్ముతో పొగబారుతున్న విద్యార్థులు భవితవ్యం ● పట్టణం నుంచి పల్లెలకు పాకిన గంజాయి వ్యాపారం ● మీడియాను పట్టించుకోని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవనీత రెడ్డి

యువత పెడదారి పడుతోంది. గంజాయి పీలుస్తూ యువత నిత్యం మత్తులో జోగుతోంది. అలవాటు లేని విద్యార్థులు, యువతకు సైతం గంజాయిని వ్యసనంలా మార్చి సొమ్ము చేసుకుంటూ.. వారి జీవితాన్ని వీరి చేతులారా నరక కూపంలోకి నెడుతున్న వైనంతో నేడు ఒక ప్రాంతాన్నే కాదు.. యావత్ ప్రపంచ వ్యాప్తంగా వెలుగు చూస్తూ, యువతరం జీవితాలను చీకటిమయం చేస్తోంది. మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముందే ఉందని చెప్పడానికి అనేక సార్లు గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన విక్రయదారులే ఇందుకు సాక్ష్యం.



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 26) : రాష్ట్ర రాజధానిలో భాగమైన మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో గంజాయి గుప్పుమంటోంది. సిగరేట్లో గంజాయి కలుపుకుని దమ్ముకొడుతూ యవత చిత్తవుతోంది. మత్తకు అలవాటుపడిన వారి బలహీనతలను సొమ్ము చేసుకునేందుకు అక్రమ వ్యాపారులు చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో గంజాయి విక్రయిస్తున్నారు. ఈ గంజాయి అక్రమ దందా రోజు రోజుకు చాపకింద నీరులా విస్తరిస్తూ అందరినీ కలవరపెడుతుంది. మత్తుకు అలవాటు పడ్డ వారు సిగరేట్లోని పొగాకును తీసేసి అందులో ఈ గంజాయి పొడిని వేసుకుని సిగరేట్ను తాగుతూ మత్తును ఆస్వాదిస్తారు. ఎవరికి అనుమానం రాకుండా ఇతర ప్రాంతాల నుంచి వస్తు చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయి తెచ్చి అమ్ముతున్నారు. ఈ గంజాయి కొనుగోలు చేసుకుని వచ్చి అలవాటు ఉన్న యువకలను బుట్టలో వేసుకుని గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలిసింది. కాగా మేడ్చల్ మండల పరిధిలోని ఓ వ్యక్తి చాటుమాటు సిగరేట్లో ఉన్న పొగాకును తొలగించి అందులో వేరే పదార్థం వేస్తుండగా గమనించి అతడ్ని ప్రశ్నించగా గంజాయి అని సమాధానమిచ్చారు. ఇది ఎక్కడి నుంచి వస్తుందని అడుగగా తనకు తెలియదని, అప్పుడప్పుడు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అమ్మిపోతుంటారని తెలిపారు. గంజాయికి అలవాటు పడటానికి ప్రధాన కారణం మత్తు రావడంతో పాటు తక్కువధరకు దొరుకుతుందన్న ఉద్దేశ్యంతో ఆ వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. మత్తులో మునిగి తేలాలనుకునే యువత దీనికి బానిసలుగా మారుతున్నట్లు తెలుస్తోంది. ఇదే అదునుగా భావించిన 'స్వార్ధపరులు గంజాయిని విక్రయించి సొమ్ము చేసుకుంటూ గుట్టుడప్పుడు కాకుండా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. మత్తుకు అలవాటు పడిన కొంత మంది యువత వారి ఒళ్లు గుల్లవుతున్న మానడం లేదు. అయితే గంజాయి మత్తుకు అలవాటు పడిన యువత గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేయడంతో పాటు చూసే వారికి అనుమానం రాకుండా గంజాయి ఆకును అరచేతిలో వేసుకుని నలిచి పొగాకును సిగరేట్లలో నింపి తాగుతుండగా, మరో కొందరు గుడ్డలో వేసుకుని వాసన పీల్చి మత్తులో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం కూడా ఈ గంజాయిని నిషేధించినా గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు సాగుతుండడం విశేషం. ఇప్పటికైనా అధికారులు గంజాయి అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**చిన్న చిన్న పొట్లాలుగా :**

గంజాయి స్మగ్లర్లు తెలివి మితిమీరిపోయారు. చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయిని నింపి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లు రూ.250 నుంచి రూ.3000 వరకు లభిస్తుండగా ఒక ప్యాకెట్ వారం రోజుల వరకు మత్తులో ఉంచుతుందని సమాచారం. అందువల్లే తక్కువ ధరకు మత్తులో మునిగి తేలవచ్చని ఇటువైపు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. ఈ గంజాయిని సేవించడం వల్ల మనిషి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా భవిష్యత్‌లో శరీరం చచ్చుబడిపోతుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ఇలా చిన్న చిన్న ప్యాకెట్లలో గంజాయిని విక్రయిస్తు మత్తులో మునిగి తేలాలనుకునే యువతను ఆసరా చేసుకుని మేడ్చల్ పట్టణంతో పాటు మండల కేంద్రంలో కొందరు స్వార్థపరులు కాసులకు కక్కుర్తిపడి గంజాయి దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. విద్యార్థులు, యువత, చిన్న చిన్న పనులు చేసుకుని జీవించే కార్మికులే ఈ గంజాయి స్మగ్లర్లకు టార్గెట్ వీరు రద్దీగా ఉండే ప్రాంతాలను ఎంచుకుని ఈ గంజాయి విక్రయించే వారు తమ దందాను ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది.

**చిత్తవుతున్న యువత :**

విద్యార్థులకు లక్ష్యయంగా చేసుకుని గంజాయి స్మగ్లర్లు చిన్నప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నారు. ఇప్పటికే గంజాయికి అలవాటుపడిన వారి ద్వారా కొత్తవారికి మత్తు అలవాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో గంజాయికి అలవాటు పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. మేడ్చల్ పట్టణంతో పాటుమండలంలో ప్రధానంగా అయోధ్య చౌరస్తా, గుండ్లపోచంపల్లి శివార్లలో, గౌడవెల్లి, సుతారిగూడెం, రాజబొల్లారం గ్రామ%ఎ%పరిసర ప్రాంతాలతో పాటు డబిల్ పూర్ గ్రామాలలోని యువకులు చిన్న చిన్న అడ్డాలుగా ఏర్పాటు చేసుకునిప్యాకెట్లు కొనుగోలు చేసి సిగరెట్లతో పాటు ఒసీబీ లుగా నింపుకుని ఒకరిని చూసి మరొకను ఈ మహమ్మారికి బానిసలవుతున్నారని తెలుస్తుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి మహమ్మారి నుంచి యువతను కాపాడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

**మీడియాను పట్టించుకోని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవనీత రెడ్డి:**

మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని జొమాటో బ్యాగ్ లో సరఫరా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సదరు వ్యక్తి నుంచి తొమ్మిది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారన్న వివరాల కోసం మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవనీత రెడ్డిని పత్రిక విలేకరులు వివరణ కోసం ప్రయత్నించగా కనీసం వారి ఫోన్లకు సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారు. పత్రికకు న్యూస్ వివరాలు పంపాల్సిన సమయం ముగిసిన అనంతరం రాత్రి 21.48 గంటలకు పత్రిక ప్రకటన విడుదల చేయడం పట్ల సదరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మీడియాను పట్టించుకోవడం లేదని పలువురు మీడియా సోదరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఊర్లకు దూరంగా లక్షలు వెచ్చించి రైతువేదికను ఎవరికొరకు నిర్మించారో..!

▶▶ గతప్రభుత్వంలో చంద్రాయన్‌పల్లి–కలకొండ మధ్యలో రూ.21.32లక్షలతో రైతువేదిక నిర్మాణం ▶▶ ప్రజలు, రైతులకు అనువుగా లేదని అప్పటి అధికారులు గగ్గోలు పెడితే అప్పటి పాలకులు వారిపై కూడ కన్నెర్ర చేశారంటా ▶▶ ప్రజలకు చేరువలో కలకొండ సర్వే నెంబర్ 3లోని ప్రభుత్వభూమిలో రైతువేదిక నిర్మించాలన్న అప్పటి సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి చేసిన వినతి భేఖాతరు ▶▶ గత పాలకులు ఏకపక్ష నిర్ణయంతో నిర్మించిన రైతువేదికతో రైతులు, వ్యవసాయశాఖ ఉద్యోగుల అవస్థలు


చంద్రాయన్‌పల్లి– కలకొండ గ్రామాల మధ్యలో నిర్మించిన రైతువేదిక


కలకొండ సర్వేనెంబర్ 3లో రైతువేదిక నిర్మాణ స్థల పరిశీలనలో అప్పటి సర్పంచ్, అధికారులు (ఫైల్ ఫోటో)

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 26): వ్యవసాయశాఖ సేవలను రైతులకు మరింత చేరువలోకి తెచ్చేందుకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతువేదికల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన వషయం తెలిసిందే. ఈ మేరకు గతమూడేండ్ల కిందట మాడ్గుల మండలం కొల్కులపల్లి, మాడ్గుల, బ్రాహ్మణపల్లి, అందుగుల, ఇర్విన్, కలకొండ, నాగిల్ల వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని గ్రామాలు, తాండాల రైతులకు వ్యవసాయశాఖ సేవలను అందించేందుకు వీలుగా 7 రైతువేదికలు నిర్మించారు. ఒక్కో రైతువేదికకు వ్యవసాయశాఖ, మహత్మాజాతీయ ఉపాధిహామి పథకం నిధుల ద్వారా సుమారు 22 లక్షల రూపాయలతో రైతువేదికల నిర్మాణాలను పూర్తిచేశారు. కాగా మండలంలోని కలకొండను ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 3లో గల 8 గుంటల ప్రభుత్వ స్థలంలో రైతువేదిక నిర్మిస్తే రైతులు, ప్రజలందరికి అనువుగా వుంటుందని అప్పటి మాడ్గుల తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన అప్పటి కలకొండ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి చేసిన వినతి మేరకు మండల అధికారుల బృందం ఆ స్థలాన్ని పరిశీలించి దాదాపు రైతువేదిక నిర్మాణానికి అనువుగా వున్నట్లు ఖరారు చేసినప్పటికి ఆ స్థలంలో కాకుండ కలకొండ– చంద్రయన్‌పల్లి గ్రామాల మధ్య నిర్మానుష్య ప్రదేశంలో రైతువేదికను నిర్మించారు. దీంతో ఈ రైతువేదిక అటు కలకొండ, ఇటు చంద్రాయన్‌పల్లి గ్రామాలకు దూరంగా ఉండడంతో రైతులు, ప్రజలకే కాకుండ అక్కడ విధులు నిర్వహించాల్సిన ఏఇఓలకు సైతం ఇబ్బందికరంగా మారింది. గతంలో కలకొండ ఏఇఓగా పనిచేసిన మహిళా ఏఇఓ శ్వేతరాజేష్‌నాయక్ మెటర్నరీ లీవ్‌పై ఉండగా ఆమె స్థానంలో విధులు నిర్వహిస్తున్న మరో మహిళా ఏఇఓ వాహిని సైతం ఇక్కడ బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ రైతువేదిక ఆవరణ తాగుబోతులు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో ఇక్కడ విధులు నిర్వహించాల్సిన వ్యవసాయశాఖ విస్తరణాధికారిణి వాహిని గతకొన్ని రోజుల నుండి మాడ్గుల రైతువేదిక నుండే రైతుభీమా దరకాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రుణమాఫీ వర్తించని రైతులకు సైతం మాడ్గుల రైతువేదిక నుండే దరాకాస్తులు స్వీకరిస్తూ, సలహాలు, సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా అప్పటి ప్రజాప్రతినిధులు రైతులు, ప్రజలందరికి అనువైన స్థలంలో రైతువేదిక నిర్మించి ఉంటే ఇలాంటి ఇబ్బందులు చోటుచేసుకునే పరిస్థితి దాపురించేది కాదని కలకొండ రైతువేదిక క్లస్టర్ పరిధిలోని ప్రజలు, రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రయోజనాన్ని కాంక్షించి నిర్మించిన రైతువేదికకు రాజకీయ విబేధాలే శాపంగా మారి లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వభవనం ఎవరికి ఉపయోగపడక నిరూపయోగంగా మారుతుండడం పట్ల క్లస్టర్ పరిధిలోని గ్రామాలు, తాండాల రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పూర్వపు మాడ్గుల మండలంలో 16 రెవెన్యూ గ్రామపంచాయతిలు ఉండగా చంద్రాయన్‌పల్లి సమీపంలో నిర్మించిన రైతువేదిక మాత్రం చంద్రాయన్‌పల్లి శివారు అని రెవన్యూ అధికారులు ధృవీకరించడం కొసమెరుపు.

## మామిడిపల్లిలో బొడ్రాయి మహోత్సవ వేడుకలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 26):బాలాపూర్ మండల్,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నాభిశిల(బొడ్రాయి)ప్రతిష్టాపన మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.నాలుగు రోజులపాటు జరగనున్న ఈ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా మొదటి రోజు గురువారం శ్రీశ్రీశ్రీ శీతల నాభి శిల దేవత గ్రామ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా బొడ్రాయి ఊరేగింపులో గ్రామస్తులు ప్రతి ఇంటి దగ్గర నీళ్ల బిందెతో సాక పెట్టి,మంగళహారతి ఇచ్చి, టెంకాయ,పూలు,పసుపు, కుంకుమను సమర్పణ చేశారు. బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలను పురస్కరించుకొని మొదటి రోజు గురువారం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి, శుక్రవారం 26న మహాగణపతి పూజ,హోమం,విగ్రహాల శుద్ధి బొడ్రాయి పూజలు నిర్వహించారు. 27న శనివారం హోమాలు, పీఠ పూజలు జరిపి, మధ్యాహ్నం నుండి బైండ్ల వారిచే కార్యక్రమాలు ప్రారంభించి, ప్రధాన ఘట్టమైన విగ్రహ ప్రతిష్టాపన కొనసాగనుంది. చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ రేవల్లి రాజేష్ శర్మ నేతృత్వంలో గ్రామ పురోహితులు మాడుగుల శ్రీనివాస శర్మ,మాడుగుల రామ చైతన్య శర్మ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరగనున్నాయి.స్థానిక కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్ పర్యవేక్షణలో మొదలైన ఈ పూజా కార్యక్రమాలు గ్రామ పెద్దలు, గ్రామస్తులు,అన్ని పార్టీల నాయకులు,యువత సమక్షంలో పెద్ద ఎత్తున జరగనున్నాయి.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 26): ఇప్పుడు పేదరికం అనుభవిస్తూ ఇల్లు లేక ప్లాస్టిక్ కవర్లతో కప్పుకొని నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం అందించారు కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో ఎంపీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ప్రచారం చేస్తుండగా వద్ల లింగమయ్య చారి ఇంటి దగ్గరికి వెళ్లగా తనకు నివాసం లేకుండా ప్లాస్టిక్ కవర్తో కప్పి ఉన్న గుడిసె లో జీవనం సాగిస్తున్నారు. అది చూసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నీకు ఏ విధంగానైనా ఇంటి నిర్మాణం కోసం తమ వంతుగా సహాయం చేస్తాము హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం శనివారం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి తమకు తోచిన విధంగా డబ్బులు పోగు చేసి ఇంటి నిర్మాణం కోసం 30 వేల రూపాయలను లింగమయ్య చారి కి అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో గంగుల కృష్ణారెడ్డి, కన్నయ్య గారి బాలరాజ్, సోమరాజు వెంకటేష్, ఇంద్రకంటి రవీందర్ గౌడ్, నల్లబోలు నరసింహారెడ్డి, పడమటి శ్రీనివాసరెడ్డి, గంగుల రవీందర్ రెడ్డి, సాటు మైసయ్య, పడమటి మహిపాల్ రెడ్డి, మునుగల రాఘవేందర్ రెడ్డి, కాశమోని యాదగిరి, మునగల హనుమంతు రెడ్డి, కళ్యాణ కార్ వరుణ్ కుమార్, కళ్యాణ్ కర్ రవీందర్, గారి వెంకటరెడ్డి, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, కాంచల శ్రీశైలం, చంటి, నీరటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

**–బీజేపీ మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గూడెం సత్తయ్య**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 26) ః ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని బీజేపీ చేవెళ్ల మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గూడెం సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని దుద్దాగు ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు పరమేశ్, ఉపాధ్యాయుడు ప్రవీణ్ బదిలీపై వెళ్లారు. బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు శ్రీధర్‌లను. ఐదేళ్లు పూర్తిచేసుకున్న గ్రామ సర్పంచ్ సురేందర్‌ను శుక్రవారం గ్రామస్థులతో కలిసి సన్మానించారు. ఈసందర్భంగా గూడెం సత్తయ్య మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రపంచంలో ఉన్న అన్ని వృత్తులకు మూలాధారం ఉపాధ్యాయులేనని కొనియాడారు. ఉపాధ్యాయుల విద్యా భోదనతో నైపుణ్యాలను పొంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమవుతుందన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల శ్రేయస్సుకు తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అమృత, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## మడేలయ్య, సీతాలమ్మ, ఈదమ్మలకు ప్రత్యేక పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 26): మాడ్గుల మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు కొనపురం రాజు, కులపెద్దల ఆధ్వర్యంలో మడేలయ్య, సీతాలమ్మ, ఈదమ్మ దేవతలకు ప్రత్యేక పూజల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు కొనపురం రాజు, భూతరాజు జంగయ్య, కంచర్ల లక్ష్మినారాయణ, కంచర్ల బాలకృష్ణ , పగుల్ల యాదయ్య, మేస్త్రీలు యాదయ్య, భూతరాజు యాదగిరి, కొనపురం కృష్ణయ్య, భూతరాజు యాదగిరి, భూతరాజు గిరి, కొనపురం జంగయ్య, కోనపురం రమేష్ తదితరులు పాల్గొని మడేలయ్య,సీతాలమ్మ, ఈదమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారు మొక్కులు చెల్లించుకున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం ఆరోగ్యాలను కాపాడుకుందాం



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 26) పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జి అనిల్ కుమార్ తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట గ్రామంలో పరిసరాల పరిశుభ్రత వాననీటి సంరక్షణ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రావడం జరుగుతుందని ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచి దోమల బారి నుండి కాపాడుకోవాలని సూచించారు. ఆహ్లాదమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు డాక్టర్ లింగా శ్రీనివాస్, నిఖిలేశ్వర్, కరుణ, సత్యవాణి,సునీత, రాజేశ్వరి,అమూల్య, జోష్ణ, అపూర్వ, దీక్షిత, సంధ్య,వసంత లక్ష్మి. మొదలగు కళాకారులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

## నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డికి సన్మానం

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుకు నూతనంగా నియమితులైన మేనిజర్ చంద్రశేఖరరెడ్డిని మీర్పేట్ కార్పోరేషన్ పదవ డివిజన్ కాన్టెస్టెంట్ కార్పొరేటర్ ధ్యాసని తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు కాశీరాం యాదవ్, ఎస్సీ మోర్చా నాయకులు శ్రీనివాస్, కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి లిక్కీ కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా యువమోర్చా నాయకులు రవీందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, అలాగే యువ నాయకులు ప్రశాంత రెడ్డి,కార్పొరేషన్ కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా, తదితరులుపాల్గొన్నారు.

